
# ది క్రైమ్ న్యూస్
Crime News

తెలుగు దినపత్రిక













తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 105 సోమవారం, డిసెంబర్ 23, 2024, - 12 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




### సినీ ప్రముఖుల ఇళ్లపై దాడిని

## ఖండిస్తున్నా: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:డిసెంబర్ 22 :** సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిజిపి, సిపికి సిఎం ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అలస త్వాన్ని సహించమని హెచ్చిరంచారు. సంధ్య థియేటర్ ఘటన లో సంబంధంలేని పోలీస్ సిబ్బంది స్పందించకుండా ఉన్నతా ధికారులు చర్యలు తీసుకోవాలని రేవంత్ ఆదేశాలు జారీ చేశారు.

### నితీశ్, మోడీ సారథ్యంలో

# బీహార్‌లో ఎన్‌డిఎ పోటీ

**● ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి విస్పష్ట ప్రకటన**



**న్యూఢిల్లీ :డిసెంబర్ 22 :** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఎ వచ్చే ఏడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బిజెపి నేత సామ్రాట్ చౌదరి ఆదివారం విస్పష్టంగా ప్రకటించారు. ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ చౌదరి 'గందరగోళం ఏమీ లేదు' అని చెప్పారు. ఎన్నికల్లో నితీశ్‌ను తమ నేతగా ప్రచారం చేయడంపై ఎన్‌డిఎ పునరాలోచించవచ్చునంటూ సాగుతున్న ఊహాగానాలపై వ్యాఖ్యానించవలసిందని మీడియా అడిగినప్పుడు ఆయన ఆ స్పష్టీకరణ ఇచ్చారు. ఇటీవల ఒక వార్తా చానెల్‌తో ఇంటర్వూలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు చౌదరి ఆ విధంగా స్పందించారు.మహారాష్ట్రలో ఇటీవల విజయవంతంగా వ్యవహరించిన రీతిలోనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే బీహార్‌లో ఎన్నికలకు ఎన్‌డిఎ వెళుతుందా అని అమిత్ షాను అడిగారు. బిజెపి మాజీ అధ్యక్షుడు, పార్టీ ప్రధాన వ్యూహకర్తగా ఇప్పటికీ పరిగణిస్తున్న అమిత్ షా కొద్ది విరామం అనంతరం సమా ధానం ఇస్తూ, 'మేము కలిసి కూర్చొని నిర్ణయిస్తాం. మేము నిర్ణ యం తీసుకున్నప్పుడు మీకు తెలియజేస్తాం' అని చెప్పారు. 2025 ఎన్నికల్లో నితీశ్‌ను సిఎం అభ్యర్థిగా ప్రకటించరాదని బిజెపి పట్టుబట్టవచ్చుననే ఊహాగానాలకు ఆ సమాధానం తావు ఇచ్చింది. చౌదరి ఆ ఊహాగానాలను తోసిరాజంటూ, 'ఎన్‌డిఎ బీహార్‌లో నితీశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో పని చేస్తోంది. ఆ ఇద్దరు నేతల నాయకత్వంలో మేము ఎన్నికల్లో పోటీని కొనసాగిస్తాం' అని తెలియజేశారు. '2020లో మేము (నితీశ్‌ను ఎన్‌డిఎ సిఎం అభ్యర్థిగా ప్రకటించిన తరువాత పోటీ చేశాం. ఇప్పటి వరకు మేము ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్‌నే పరిగణిస్తు న్నాం. భవిష్య త్తులో కూడా మేము నితీశ్ కుమార్, నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నికల్లో పోటీ చేస్తాం' అని బీహార్ ఉప ముఖ్యమంత్రి చౌదరి స్పష్టం చేశారు.

### తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం

# దెబ్బతీస్తోంది

**: ఎమ్మెల్సీ కవిత**



వివరాలు 2లో

### రాహుల్‌కు

# బరైలీ కోర్టు సమన్లు

**● ఆర్థిక సర్వేపై వ్యాఖ్యల పర్యవసానం**



**బరైలీ (యుపి),డిసెంబర్ 22 :** లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆర్థిక సర్వేకు సంబంధించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జనవరి 7న తమ ముందు హాజరు కావాలంటూ బరైలీలో ఒక న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేసింది. జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సుధీర్ కుమార్ శనివారం రాహుల్‌కు నోటీస్ జారీ చేశారు. అఖిల భారత హిందు మహాసంఘ్ మండల అధ్యక్షుడు పంకజ్ పాఠక్ దాఖలు చేసిన పిటిషన్‌పై సమన్లు జారీ చేయడమైంది. రాహుల్‌పై ఒక కేసు నమోదు చేయాలనే అభ్యర్థనతో పాఠక్ తొలుత ఆగస్టులో ఎంఎల్ఎఎంపి కోర్టు, సిజెఎం కోర్టును ఆశ్రయించారు. అయితే. కోర్టు ఆగస్టు 27న ఆ అభ్యర్థనను తిరస్కరించింది.దీనితో పాఠక్ సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను పురస్కరించుకునే రాహుల్‌కు సమన్లు జారీ అయ్యాయి.




### రేషన్‌కార్డుల

# జారీకి రెడీ

- పెండింగ్ దరఖాస్తులకు త్వరలో మోక్షం
- రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు
- సంక్రాంతి తర్వాత కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు
- ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు..మార్గదర్శకాలు
- ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు జారీ
- సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వివరాలు 2లో




## అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబితే నిజమవుతాయా?: కేటీఆర్

**పెద్దపల్లి, డిసెంబర్ 22 :** అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబితే నిజమవుతాయా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ కాలేదని రైతన్నలు ఇంకా రోడ్డెక్కుతున్నారని చెప్పారు. వందశాతం రుణమాఫీ అయిందని నిరూపిస్తే రాజీనామాకు సిద్దమని శాసనసభ సాక్షిగా సవాల్ విసిరితే స్వీకరించకుండా ప్రభుత్వం తోక ముడిచిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతన్నలకు సర్కార్ ఏం సమాధానం చెబుతుందని నిలదీశారు.రుణమాఫీ జరిగితే రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయాల్సిన కర్మ రైతన్నలకు ఎందుకన్నారు. పోరాటాల గడ్డ ఇంద్రవెల్లి, అడవుల తల్లి ఆదిలాబాద్‌కు రా పోదామని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ధనోరా రోడ్డు మీద కూసున్న రైతుల ముందే మీ మాయల మాఫీ లెక్కలు తేల్చుదామన్నారు. రుణమాఫీ మాయ, రైతుభరోసా రూ.7500, తులం బంగారం, మహిళలకు రూ.2500 , ఆసరా పింఛన్లు రూ.4 వేలు , దివ్యాంగుల ఫించన్లు రూ.6 వేలు అంతా మాయ అంటూ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు.

### మేము అల్లుఅర్జున్‌కు

# వ్యతిరేకం కాదు

**తెలంగాణ డీజీపీ జితేందర్**



**హైదరాబాద్:డిసెంబర్ 22 :**మేము హీరో అల్లుఅర్జున్ కు వ్యతిరేకం కాదని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. ఈ ఘటనలో చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ఆదివారం కరీంనగర్ లోని భరోసా సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న డీజీపీ జితేందర్.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై స్పందించారు. థియేటర్ లో తొక్కిసలాట జరగడం దురదృష్టకరమని అన్నారు. ఆయన సినీ హీరో కావొచ్చు.. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు.“సినిమా హీరోలైనా.. బయట పౌరులే.. ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవు.. మాకు ప్రజల భద్రతే ముఖ్యం అని చెప్పారు. పోలీసులు వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని.. ప్రజల భద్రత కంటే.. మూవీ ప్రమోషన్స్ ముఖ్యం కాదు” పేర్కొన్నారు.

### రాష్ట్ర అభివృద్ధికి

# వెన్నెముక సింగరేణి

**: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్:డిసెంబర్ 22** సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాల్లోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ





అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్రానికితలమానికంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.

# రేషన్‌కార్డుల జారీకి రెడీ

● పెండింగ్ దరఖాస్తులకు త్వరలో మోక్షం ● రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు ● సంక్రాంతి తర్వాత కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు ● ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు..మార్గదర్శకాలు ● ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు జారీ ● సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




హైదరాబాద్:డిసెంబర్ 22 : తెలంగాణలో రేషన్‌కార్డుల దరఖాస్తులకు త్వరలో మోక్షం లభించనుంది. సంక్రాంతి తర్వాత కొత్త కార్డులను జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అత్యాధునిక సాంకేతికతో కూడిన ఎలక్టానిక్ చిప్‌తో కూడిన రేషన్ కార్డులను అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు, మార్గదర్శకాలు ప్రకటించాలని భావిస్తోంది. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు లింక్ ఉండటంతో కార్డుల మంజూరులో ప్రభుత్వం ఫిర్యాదులకు అవకాశం లేకుండా వ్యవహరించాలని సిద్ధమైంది.తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరు పై కసరత్తు వేగవంతం చేసింది. అత్యాధునిక సాంకేతికతో కూడిన రేషన్ కార్డులను అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హాయంలో రెండున్నరేళ్ల క్రితం అప్పుడు దరఖాస్తులను ఆహ్వానించి లబ్దిదారులకు నాటి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసింది. ఆ తరువాత తిరిగి అర్హత ఉన్న వారు కొత్త కార్డుల కోసం నిరీక్షిస్తున్నా ఇప్పటి వరకు మంజూరు కాలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరుకు నిర్ణయించింది. ఈ మేరకు అర్హుల ఖరారు పైన కీలక నిర్ణయం తీసుకుంది.గ్రేటర్ పరిధిలో రేషన్ కార్డుల దరఖాస్తులు కొన్ని నెలలుగా పెండింగులో ఉన్నాయి. క్షేత్రస్థాయి పరిశీలన తరువాత వారిలో ఎంత మందికి కార్డులు దక్కుతాయన్నది స్పష్టత వస్తుందని అంటున్నారు. సుమారు రెండున్నరేళ్ల కిందట రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించి అర్హులకు కార్డులను జారీ చేసింది. ఆ తర్వాత నుంచి కార్డులు జారీ చేసిన దాఖలాలు లేవు. గతంలో కార్డుల జారీ ప్రక్రియ తరచుగా జరిగేది. రాష్ట్ర ప్రభుత్వం కార్డుల జారీ ప్రక్రియను ఏకీకృతం చేసింది. దీంతో ఎప్పటికప్పుడు కాకుండా ప్రభుత్వం నిర్ణయం మేరకు కార్డులు జారీ చేస్తోంది.

**అధికశాతం హైదరాబాద్‌లోనే :** రేషన్ కార్డుల కోసం సుమారు 4.5 లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నట్లు అధికారుల అంచనాలు వేస్తున్నారు. అధిక శాతం హైదరాబాద్ జిల్లా పరిధిలోనే ఉన్నట్లు చెబుతున్నారు. కొత్తగా జారీ చేసే కార్డులో ఎలక్ట్రానిక్ చిప్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ చిప్‌లో కార్డుదారుడి కుటుంబ సభ్యుల సంఖ్య, చిరునామా తదితర సమాచారం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో ప్రస్తుతం సుమారు 17.21 లక్షల కార్డులు ఉన్నాయి. పెండింగులో ఉన్న దరఖాస్తుల్లో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు అర్హులు ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల పైన ప్రభుత్వం తమ నిర్ణయం వెల్లడించింది. సంక్రాంతి తరువాత కొత్త కార్డులు మంజూరు చేస్తామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో అర్హతల ఖరారు పైన తుది కసరత్తు జరుగుతోంది. రేషన్ కార్డుల్లో వినూత్నంగా ఎలక్ట్రానిక్ చిప్స్ తో అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులను మంజూరు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం కార్డుల జారీ ప్రక్రియను ఏకీకృతం చేసింది. దీంతో ఎప్పటికప్పుడు కాకుండా ప్రభుత్వం నిర్ణయం మేరకు కార్డులు జారీ చేస్తోంది. రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక, ప్రభుత్వం ఇప్పటికే చేసిన ప్రకటనకు అనుగుణంగా కొత్తగా జారీ చేసే రేషన్ కార్డుల్లో ఎలక్ట్రానిక్ చిప్‌ను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఆ చిప్‌లో కార్డుదారుడి కుటుంబ సభ్యుల సంఖ్య తో పాటుగా చిరునామా తదితర సమాచారం ఉండనుంది. అధికంగా గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో ప్రస్తుతం సుమారు 17.21 లక్షల కార్డులు ఉన్నట్లు అధికారుల సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో 6,36,617, రంగారెడ్డిలో 55,97,78, మేడ్చల్-మల్కాజ్‌గిరిలో 52,33,39లో కార్డులు ఉన్నాయి.

**నిలిచిపోయిన రేషన్‌కార్డుల జారీ :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2018 వరకు రేషన్ కార్డులను జారీ చేసింది. 2018 డిసెంబర్‌లో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మళ్లీ అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ పార్టీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. కార్డుల కోసం అనేకమంది దరఖాస్తు చేసుకోగా వాటిని 2022లో పరిశీలించి అందులో అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేశారు. ఆ తరువాత వెబ్‌సైట్‌ను మూసివేసిన ప్రభుత్వం మళ్లీ రేషన్‌కార్డులు ఇవ్వలేదు. గత ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. 2023 డిసెంబరు 9వ తేదీ నుంచి ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, చేయూత పథకంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పథకాలు అమలు చేసేందుకు ప్రజాపాలన గ్రామ, వార్డు సభల్లో ఐదు గ్యారంటీ పథకాలు వర్తింపచేసేందుకు స్వీకరించిన దరఖాస్తులతోపాటు కొత్త రేషన్ కార్డుల కోసం అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. వీటితోపాటు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా రేషన్ కార్డుల జారీకి మోక్షం కలగలేదు.

**బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా :** బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం నిఘా పెంచనుంది. ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ప్రభుత్వం అందిస్తోంది అయితే చాలా మంది వీటిని తినకుండా బయట మార్కెట్లో విక్రయిస్తున్నారు. కొంతమంది ఈ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి అధిక ధరకు ఇతరులకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వం పేదల కోసం అందించే బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈనేపథ్యంలో పేదలందరూ తినేందుకు వీలుగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తే ఈ పరిస్థితి ఉండదని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల సమయంలోనే తాము అధికారంలోకి వస్తే సన్నబియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు హామీ అమలు చేసేందుకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది.

**సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి** సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు అందచేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. కొత్తగా దాదాపు 36 లక్షల మందికి రేషన్‌కార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. కార్డుల జారీకి కేబినెట్ సబ్ కమిటీ సూచనలను పరిగణలోకి తీసు కుంటున్నామని చెప్పారు.రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రస్తుతం లబ్ధిదారులకు అందిస్తున్న ఆరు కిలోల బియ్యంతోపాటు సన్నబియ్యం కూడా అందించాలని నిర్ణయించినట్లు వివరించారు. రాష్ట్రంలో లక్షలాది మంది కొత్త రేషన్ కార్డుల కోసం చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, పజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించి త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 36 లక్షల కార్డులు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని, అర్హత ఉన్నవారిని గుర్తించి వారికి మాత్రమే కార్డులు మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సినీ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర.. అసెంబ్లీలో ఓవైసితో ప్రశ్న అడిగించి మరీ..




**హైదరాబాద్:డిసెంబర్ 22 :**అల్లు అర్జున్ పై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. సినిమా ఇండస్ట్రీపై పగబట్టినట్లు సిఎం రేవంత్ వ్యవహారం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాన్ ప్రకారమే.. అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ తో ప్రశ్న అడిగించి.. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారని విమర్శించారు."థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో మహిళ మృతి చెందడం బాధాకరం. దాన్ని అందరూ ఖండించారు. బాధిత కుటుంబానికి అందరూ బాసటగా నిలిచారు. గాయపడిన బాలుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. నేరుగా సంబంధం లేకపోయినా అల్లుఅర్జున్ అరెస్టు చేసి.. హైకోర్టు బెయిల్ ఇచ్చినా విడుదల చేయకుండా కక్ష్య పూరితంగా ఒకరోజు జైలులో ఉంచారు. సద్దమనిగిన వివాదాన్ని.. అసెంబ్లీలో అక్బరుద్దీన్ తో ప్రశ్న అడిగించి.. మళ్లీ సమస్య సృష్టించారు" అని ఫైరయ్యారు. "రాష్ట్రంలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతే.. వారి కుటుంబాలను సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు పరామర్శించలేదు. వారి మరణాలకు కారణం మీరు కాదా?.. మీకో న్యాయం.. ఇతరులకో న్యాయమా?" అని ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు.

## శ్రీతేజను చిరంజీవి ఎందుకు పరామర్శించట్లేదు.. సినిమా వాళ్లకు మానవత్వం లేదా : వెంకట్ రెడ్డి



**హైదరాబాద్:డిసెంబర్ 22 :**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన వివాదం మళ్లీ ముదురుతోంది. ఈ ఘటనపై అసెంబ్లీలో సిఎం రేవంత్ మాట్లాడుతూ.. అల్లుఅర్జున్, సినీ ప్రముఖులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో అల్లుఅర్జున్ ప్రెస్ మీట్ పెట్టి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని క్లారిటి ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో ముగిసిందనుకున్న వివాదం మళ్ళీ రాజుకుంది.అయితే, అల్లు అర్జున్ వ్యాఖ్యలు సిఎం రేవంత్ రెడ్డిని అగౌరపర్చే విధంగా ఉన్నాయని.. తన మాటలను వెనక్కి తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సినీ ఇండస్ట్రీ వాళ్లు.. గాయపడిన బాలుడిని ఎందుకు పరామర్శించడంలేదని మండిపడ్డారు. హాస్పిటల్లో ఉన్న శ్రీతేజను చిరంజీవి ఎందుకు పరామర్శించట్లేదని.. సినిమా వాళ్ళు మొత్తం ఇలాగే మానవత్వం లేకుండా ఉంటారా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు.

## ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు : అల్లు అరవింద్



**హైదరాబాద్:డిసెంబర్ 22 :**సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓయూ జేఏసీకి చెందిన పలువురు నాయకులు విధ్వంసం సృష్టించారు. ఇంటి ప్రహరీ గోడ దూకి.. ఇంటి లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రేవతి మృతికి కారణం అల్లు అర్జున్ అంటూ నినదించారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ మా ఇంటి ముందు జరిగిన ఘటన అందరూ చూశారన్నారు. తాము సంయమనం పాటించాల్సిన సమయమని.. అందుకే అదే పాటిస్తున్నామన్నారు. ఇంటికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారని.. దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎవరైనా గొడవ చేయడానికి వస్తే పోలీసులు తీసుకెళ్లడానికి సిద్ధంగానే ఉన్నారని తెలిపారు. ఎవరూ ఇలాంటి దుశ్చర్యలను ప్రేరేపించకూడదని.. ఇలాంటి ఘటన ఎవరికీ జరుగకూడదన్నారు.

## తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోంది : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్:డిసెంబర్ 22 :**తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని.. ఈ చర్యను యావత్ తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని.. ఆ తల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆన్‌లైన్ సమావేశంలో వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్‌ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను మరవలేమన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అలాంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నలు, మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు. ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిపై ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ బతుకమ్మకు పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి ఎమ్మెల్సీ కవిత ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు.ప్రపంచవ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు.



## సంధ్య థియేటర్ తొక్కిసలాట.. బౌన్సర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్:డిసెంబర్ 22 :**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఘటన సమయంలో అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు ఎస్‌హెచ్‌వో కూడా తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు.అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తిరస్కరించామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్ వాళ్లు అల్లు అర్జున్‌కు విషయం చెప్పారో.. లేదో తమకు తెలియదని అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై మాట్లాడిన అనంతరం బౌన్సర్ల సప్లై ఏజెన్సీలకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే.. ఊరుకునేది లేదని అన్నారు. బౌన్సర్ల ప్రవర్తనకు సప్లై ఏజెన్సీలదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల ఇబ్బంది గురించి ఆలోచించే బాధ్యత వీఐపీలదే అని పేర్కొన్నారు.అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్ వద్దకు వెళ్లి తొక్కిసలాట విషయం చెప్పామని ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు. ఒక బాలుడు పరిస్థితి విషమంగా ఉందని.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించామని పేర్కొన్నారు. మేనేజర్ మమ్మల్ని అల్లు అర్జున్ వద్దకు వెళ్లనీయలేదని చెప్పారు. అతి కష్టం మీద వారిని నెట్టుకుంటూ వెళ్లి అల్లు అర్జున్‌కు విషయం చెప్పామని అన్నారు.

# ఉద్యోగ రూపకల్పనకు కృషి చేస్తూ
# నిరుద్యోగులకు అండగా ఉంటా

## • ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి





**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలోని కే.ఎస్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి హాజరవగా మండల కేంద్రంలోని చెరువు కట్ట వద్ద నరేందర్ రెడ్డికి అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికడంతో నరేందర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి సమావేశ మందిరం వరకు బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాతకు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ....ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగి యువకులు ఎక్కువగా ఉన్న భారతదేశంలో అందరికి ఉద్యోగాలు రాకపోయినా పరిశ్రమలను నెలకొల్పడం, వృత్తి నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి వ్యాపారాలతో ఉపాధి కల్పించి యువతను ముందుకు తీసుకువెళ్ళడంతో పాటు నిరుద్యోగ పట్టభద్రులకు మూడు సంవత్సరాల నిరుద్యోగ భృతి ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సూచించారు. గడిచిన సంవత్సర కాలంలో 50వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయడం గొప్ప శు భవార్తని, ఎంతో ఉత్సాహంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ రూపకల్పనకై ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ను మెరుగుపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.గ్రంధాలయాలలో చదువుకునే యువతకు ఇప్పటివరకు తన వంతు సహాయం అందించానని రాబోయే రోజుల్లో గ్రంధాలయాలన్నిటిని ఈ గ్రంథాలయాలుగా మార్చి, పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం కరీంనగర్ లోనే కాకుండా నాలుగు జిల్లాలలో ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల తరఫున ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు.గత కొన్ని రోజులుగా నిరసనలు తెలుపుతున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేస్తానని పేర్కొన్నారు.గత మూడున్నర సంవత్సరాలుగా రియంబర్స్మెంట్ లేకుండా ఇబ్బందులు పడుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలకు సంక్రాంతి లోపు ప్రభుత్వం బకాయిలు చెల్లించాలని కోరారు. ఉచిత విద్య పేరుతో ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేస్తూ పరీక్ష ఫీజు 2000 వసూలు చేస్తున్నారని,రాబోయే రోజుల్లో ఇలాంటివి జరుగకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తూ నిరుద్యోగులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.మానకొండూరు నియోజకవర్గం లోని రాజకీయ నాయకులు, అన్ని కుల సంఘాల నేతలు ఎంఎల్సిగా తనకు మద్దతు తెలపడం ఎంతో స్ఫూర్తినిచ్చిందని, స్వపక్షమైన ప్రతిపక్షమైన తాను గెలిచిన తర్వాత ఉపాధి కల్పన, ఉద్యోగుల సమస్యలు, స్వయం ఉపాధి కోసం ఏ విధంగా పరిశ్రమలను నెలకొల్పడం కోసం కృషి చేస్తానని హామీ ఇస్తూ సమావేశాన్ని విజయవంతం చేసిన పట్టబద్రులకు స్థానిక రాజకీయనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ మాజీ సర్పంచులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నేతలు, పట్టబద్రులు నరేందర్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి డిసెంబర్ 22, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణ అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ధర్మపురి నియోజకవర్గంలోని గోదావరి నదిలో మురుగు నీరు కలవకుండా మురుగునీటి శుద్ధి కర్మాగార ఎస్ టి పి నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో మురుగు నీటి శుద్ధి కర్మాగారం ఎస్ టి పి అందుబాటులో లేకపోవడంతో పట్టణంలో ని సైడ్‌డ్రెయిన్‌ల నుండి డ్రైనేజీ నీరు నేరుగా పవిత్ర గోదావరి నదిలోకి చేరి పుష్కరఘాట్‌ల వద్ద నీరు కలుషితమై దుర్వాసన రావడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దీని కారణంగా ధర్మపురి పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించే భక్తులకు చాలా అసౌకర్యం కలుగుతుందని, కాబట్టి ఎస్ టి పి నిర్మాణానికి 17 కోట్ల రూపాయల మంజూరుకు పరిపాలన అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరడం జరిగిందని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అదే విధంగా వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల పుణ్య క్షేత్రాలను కలుపుతూ టూరిజం కారిడార్ ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇట్టి విషయాలపై సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు.



# ఘనంగా కాక వెంకటస్వామి 10వ వర్ధంతి



**పెద్దపల్లి, డిసెంబర్ 22 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ వద్ద పేదల పెన్నిధి మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 10వ వర్ధంతి.సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాకా చిత్ర పటాలకు పూలమాలలు వేసి కొవ్వతులతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు కాక వెంకటస్వామి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.కాకా గడ్డం వెంకటస్వామి బడుగు, బలహీన వర్గాలు దళితుల సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయం. స్ఫూర్తిదాయకమన్నారు. పేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కాకా ఆశయ సాధన దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ప్రభుత్వం కాకా ఆదర్శాల మార్గంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ముందడుగు వేస్తుందన్నారు కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతారని తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసి జాతీయ స్థాయిలో పదవులకు వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల శివశంకర్ కందుల సదశివ్అసరి ఎర్రయ్య, మేర శంకరయ్య అసరి గడ్డం కొమురయ్య, కర్కా మోహన్ రెడ్డికొలిపాక వెంకన్న, కర్ర శ్రీనివాస్ రెడ్డిజంగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దూరుపల్లి 48వ బూత్ అధ్యక్షుడిగా తంగళ్ళపల్లి సంపత్

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని పెద్దూరుపల్లి గ్రామంలో ఎలక్షన్ అధికారి పుప్పాల రఘు ఆదేశాల మేరకు బిజెపి నాయకులు ఆదివారం సాయంత్రం కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శక్తి కేంద్రా ఇంచార్జ్ అప్పని తిరుపతి హాజరై 48వ బూత్ అధ్యక్షుడిగా తంగళ్ళపల్లి సంపత్ ను నియమిస్తూ ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అప్పని తిరుపతి సంపత్ ను శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు రామినేని ప్రవీణ్, ఆరె రవి, పోతర్ల రాజశేఖర్, తంగేళ్లపల్లి పవన్ కళ్యాణ్, ఆరె శంకర్, నూనె కిరణ్, పంది హరీష్, నూనె సాగర్, ఆరె శ్రీకాంత్, పోతర్ల శ్రీనివాస్, తంగేళ్లపల్లి రామ్ పాల్గొన్నారు.



# క్రీడలకు అధిక ప్రాధాన్యత



**సుల్తానాబాద్, డిసెంబర్ 22( ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే అన్నారు. శనివారం రాత్రి సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లా స్థాయి టోర్నమెంట్స్ ముగిశాయి. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ లోగెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్పర్సన్ బిరుదు సమత కృష్ణ పాల్గొన్నారు.

## పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియోషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం రోజున పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియోషన్ కార్యాలయాన్ని అసోసియేషన్ సభ్యులతో, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావు ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియోషన్ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా స్థాయి సీఎం కప్ చదరంగ పోటీలు

### - ప్రారంభించిన డివైఎస్ఓ సురేష్

### - చదరంగా క్రీడను కెరీర్ గా ఎంచుకోవాలి




**సుల్తానాబాద్, డిసెంబర్ 22 (ది క్రైమ్ న్యూస్):** జిల్లాస్థాయి సీఎం కప్ 15 సంవత్సరాల లోపు బాల, బాలికల చదరంగా పోటీలు సుల్తానాబాద్ శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగాయి.ఈ పోటీలను పెద్దపల్లి జిల్లా డివైస్ ఓ సురేష్,జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డాల శ్రీనివాస్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం ఆడటం వలన మెదడు చురుకుగా పనిచేస్తుందని, చెస్ ను కెరీర్ గా ఎంచుకోవాలని, విద్యార్థులు చదువులో రాణించాలంటే చెస్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిట్ రామయ్య, కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, పేట కార్యదర్శి దాసరి రమేష్, ఫిజికల్ డైరెక్టర్స్ ప్రణయ్ జావిద్ వెంకటేష్ సదయ్య ప్రణయ్ సత్యం,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు భిక్ష పెట్టిన జక్కు శ్రీ హర్షిని - రాకేష్

### - మాజీ జెడ్పి చైర్ పర్సన్ భూపాలపల్లి



**భూపాలపల్లి. (ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ - 22.** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని - రాకేష్ అయ్యప్ప మాలధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములు అందరు వారికి అభినందనలు తెలిపారు.

## అన్నదాత ఆత్మహత్యలను

# ఆపలేమా !

### "రైతు దినోత్సవం" సందర్భంగా..

సంపాదకీయం



మట్టిని ఆహారంగా మార్చగల నైపుణ్యం రైతులకు మాత్రమే స్వంతమని మనకు తెలుసు. రైతు తన చెమటను అన్నంగా మార్చగల నేర్పరి. అన్నదాతగా పేరొంది, తను ఆకలితో ఉన్నా లోక ఆకలి తీర్చగల త్యాగశీలి కర్షకుడు. కర్షకుడి కడుపు మాడితే దేశానికదే శాపం. రైతుకు విశ్రాంతి లేదు. సాగుబడి కొనసాగుతేనే పల్లెంలోకి పలు రుచుల ఆహార పదార్థాలు చేరుతాయి. దేశానికి వెన్నెముక తానే అయినా తన వెన్నెముక అప్పుల కుప్పలు మోయలేక బక్కచిక్కి వంగి పోతుంది. దేశ ఆర్థికాభివృద్ధి హలధారి చేతలతో రచించబడుతున్నది. రైతు ఆనందమే దేశ సౌభాగ్యం. రైతుకు చేయూతనివ్వని ప్రభుత్వం నిరాదరణకు గురవుతుందని చరిత్ర రుజువు చేస్తున్నది. నాగలికి విశ్రాంతి ఇస్తే దేశం అన్నం కోసం అలమటిస్తుంది. అతివృష్టి, అనావృష్టి విపత్తుల్లో నసిగిపోయే ఏకైక జీవి రైతు మాత్రమే.

దేశ రైతుల్లో 80 శాతం చిన్న, సన్నకారు రైతులే:

దేశవ్యాప్తంగా దాదాపు 150 మిలియన్ల రైతులు ఉన్నారని, 55 శాతం ప్రజలు వ్యావసాయ రంగం కేంద్రంగా జీవితాలను గడుపుతున్నారని తెలుస్తున్నది. భారతంలోకి యూపీలో రైతాంగం అత్యధికంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రైతుల్లో దాదాపు 80 శాతం మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నప్పటికీ, వారి అధీనంలో 47 శాతం సాగు నేల మాత్రమే ఉందని తెలుస్తున్నది. గత మూడు దశాబ్దాల్లో భారతదేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి ఏకైక కారణం మన రైతన్నల శ్రమశ్వేదమే అని మరిచి పోరాదు. దేశవ్యాప్తంగా దాదాపు 51.09 శాతం వరకు (394 మిలియన్ ఎకరాలు) నేల వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నది. దేశంలోని మొత్తంలో వ్యవసాయ రంగంలో 46 శాతం శ్రమ జీవులు లేదా వర్క్ ఫోర్స్ పని చేస్తున్నారు.

కిసాన్ దినోత్సవం-2024 థీమ్:

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ హలధారి శ్రేయస్సును కోరుతూ పలు రైతుల హిత పాలసీలను తీసుకువచ్చిన భారత 5వ మాజీ ప్రధానమంత్రి (1979-80) చౌదరీ చరణ్‌సింగ్ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా "రైతు లేదా కిసాన్ లేదా ఫార్మర్స్ దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది. రైతు దినం-2024 థీమ్‌గా "సుస్థిర వ్యవసాయం కోసం రైతులను బలోపేతం చేద్దాం" అనబడేఅంశాన్ని తీసుకున్నారు. వ్యవసాయ రంగంతో సాంకేతికలను అనుసంధానం చేస్తూ, రైతు సమస్యలకు పరిష్కారాలు చూపుతూ, రైతు హిత పాలసీలకు పదును పెడుతూ, కర్షకుడి వెతలకు వీలయినంత విరామమిస్తూ హలధారి కుటుంబంలో సంతోష హరివిల్లులు విరిసే విధంగా మన పథకాల రచన జరగాలి. ప్రతి ఒక్కరు రైతుకు మన మనసుల్లో కృతజ్ఞతాభావాన్ని నింపుకోవాలి.

గ్రామాభివృద్ధి అంటేనే రైతుల శ్రేయస్సు:

గ్రామాభివృద్ధి అంటేనే రైతు సంతోషం అని తెలుసు కోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు బలోపేతం అయినపుడే దేశాభివృద్ధి పరుగులు పెడుతుంది. వ్యవసాయం ద్వారా ఆర్థికాభివృద్ధి, గ్రామీణాభివృద్ధికి ఊతం ఇవ్వడం, సుస్థిర సాగు పద్ధతులను ఆచరించడం, రైతు కష్టాన్ని మనస్ఫూర్తిగా గుర్తించడం, ఆదర్శ రైతులను గుర్తించి కృతజ్ఞతగా పూర్వకంగా సన్మానించడం లాంటి అంశాలను రైతు దినోత్సవ వేదికల్లో చర్చించడం జరగాలి. సాగుబడి సరళీకరణకు ప్రభుత్వ ప్రభుత్వేతర యంత్రాంగాలు కృషి చేయాలి. రైతు కేంద్రంగా పలు వృత్తుల ప్రజలు తమ జీవితాలను గడుపుతారని మరువరాదు. నేడు కర్షక లోకం సమస్యల విష వలయంలో చిక్కి బక్కచిక్కి పోతున్నది.

రైతాంగ సమస్యల కుప్పలు:

సాగు నీటి కొరత, పరిమిత ప్రభుత్వ చేయూత, వ్యవసాయ యంత్రీకరణ పరిమితులు, సరైన మద్దత్తు ధరల డిమాండ్, ప్రైవేట్ అప్పుల తిప్పలు, బలహీన మార్కెటింగ్ వ్యవస్థలు, నేల నాణ్యత తరిగి పోవడం, ధాన్యం అమ్మకాల్లో మోసాలు, వ్యవసాయ మౌళిక వనరుల కొరత, భూయాజమాన్య హక్కుల చిక్కులు, చిన్న చిన్న భూయాజమాన్యాలు, వాతావరణ ప్రతికూల మార్పులు, అతివృష్టి, అనావృష్టి, పంటల భీమా సమస్యలు, రైతు రుణాల పరిమితులు, నీటి డిమాండ్ పెరగడం, ఎరువుల కొరత, నాణ్యమైన విత్తనాల అలభ్యత, సాగుబడి లాభాలు తరగడం, ధాన్యం నిలువ చేసే యంత్రాంగాల కొరత లాంటి అనేక సమస్యలు రైతుల ఊపిరి తీస్తున్నాం పని చేస్తున్నాయి.

వ్యవసాయం లాభసాటి కాకపోవడంతో తీసుకున్న అప్పులకు వడ్డీ సహితం చెల్లించలేక హరధారి ఆత్మహత్యలు సహితం చేసుకోవడం, పురుగు మందులను సేవించి తుది శ్వాస విడవడం ఒక ప్రధాన సమస్యగా చూసేతున్నాం.

చిన్న సన్నకారు రైతుల పక్షపాతి చౌదరీ చరణ్ సింగ్:

23 డిసెంబర్ 1902న మీరట్ జిల్లాలో జన్మించిన చౌదరీ చరణ్ సింగ్ ఆగ్రా యూనివర్సిటీలో పిజీ పూర్తి చేశారు. యూపీ అసెంబ్లీలో ఎంఎల్‌ఏగా, యూపీ రాష్ట్ర కెబినెట్ మంత్రిగా, యూపీ ముఖ్య మంత్రిగా, జనతా పార్టీ ద్వారా ప్రధాన మంత్రిగా సేవలు అందించారు. తన జీవితకాలంలో భూ సంస్కరణలు, జమిందారీ విధాన రద్దు, పేదరిక నిర్మూలనకు సాగుకు మెరుగు పరచడం, సాగు చేసిన వారికే భూహక్కుల కల్పన లాంటి పలు కర్షక హిత పాలసీలను తీసుకు వచ్చి అమలు చేయడానికి కృషి చేశారు.

భారత దేశం ఆహార ధాన్యాలతో నిండి ఉన్నప్పటికీ అన్నదాత కుటుంబాలు మాత్రం రెండు పూటల తినడానికి అన్నం కరువు అవుతున్న వేళ కర్షకుల కుటుంబ శ్రేయస్సు మన నిత్య నినాదంగా వారి అభ్యున్నతికి పునాదులు వేద్దాం. చిన్న సన్నకారు రైతుల పక్షపాతిగా పేరొందిన చరణ్ సింగ్ జీవిత లక్ష్యాలను అర్థం చేసుకొని, రైతు రాజ్య స్థాపనకు ప్రతిన బూనుదాం, సాగు రైతు సంతోషానికి కారణమవుదాం.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

9949700037

# వీణ పై ప్రతి వాణిని పలికించిన వైణికుడు ఈమని

## ఈమని శంకరశాస్త్రి వర్ధంతి

శంకరాభరణం శంకరశాస్త్రి అంటే తెలియని వారు ఉండరేమో గాని, ఈమని శంకరశాస్త్రి గురించి ఈ నాడు చాలా మందికి తెలియక పోవచ్చు. వీణలో మహామహోపాధ్యాయుడ్కెన ఈమని శంకరశాస్త్రి (సెప్టెంబర్ 23, 1922 - డిసెంబర్ 23, 1987) సంగీత కచేరీలు విన్నవారికి ఆయన గొప్పదనం ఎటువంటిదో తెలిసినదే. వాద్య సంగీతంలో శంకరశాస్త్రితో పోల్చదగిన వ్యక్తులు ఆనాడూ, ఈనాడూ కూడా చాలా తక్కువమందే కనిపిస్తారు. గమక విన్యాసంలోనూ, రాగ ప్రస్తారంలోనూ ఆయనది అద్వితీయమ్కెన ప్రతిభ. వీణ మీద ఎన్ని రకాల శబ్దాలు పలికించ వచ్చునో పరిశోధించి, శోధించి నిరూపించిన అనన్య సామాన్య కళాకారుడాయన. కారణాలేవ్కెనప్పటికీ ఇంత గొప్ప కళాకారుడికి రావలసిన ఖ్యాతి మాత్రం రాలేదు.



సీతారామ కల్యాణం (రావణుడు వీణ వాయించే ఘట్టం), వెంకటేశ్వర మహత్యం (సరస్వతి "వాచస్పతి" రాగం వాయించే సీను) మొదల్కెన కొన్ని తెలుగు సినిమాల్లో శాస్త్రి వీణ నేపథ్యం వినబడుతుంది.

కచేరీలలో అప్పుడప్పుడూ పాట పాడి వినిపిస్తూ అవే సంగతులను వీణమీద పలికించే అలవాటుండేది. మంత్రపుష్పం వంటివి వాయిస్తున్నప్పుడు "ప్రజా"వంటి పదాలను ఉచ్చరిస్తూ కుడిచేత్తో అందుకు అనుగుణంగా డబుల్ మీటు వేసేవారు. ఇక కుడి చేత్తో ఆయన తీగలను మీటే పద్ధతి కూడా చాలా గొప్పగా ఉండేది. సందర్భాన్నీ, అవసరాన్నీ బట్టి ఆయన తన కుడి చేతి పొజిషన్‌నూ, తీగను మీటే స్థానాన్నీ పలు రకాలుగా మార్చేవారు. ఆయన పలికించిన తానం అనితర సాధ్యం. మూడో తీగనూ, నాలుగో తీగనూ బొటన వేలితో మీటుతూ మంద్ర, అనుమంద్ర స్థాయిల్లో స్వరాలను అత్యద్భుతంగా వాయించే వారు. మామూలుగా ఉండే మూడు తాళం తీగలే కాక మరొక రెండు ఏర్పాటు చేసి, వాటిని రాగంలోని స్వరాలకు శ్రుతిచేసి మొత్తం మీద ఒక ఆర్కెస్ట్రావంటి ప్రభావాన్ని కలిగించేవారు. కేవలం ఒక్క వీణతోనే అరుదైన రాగాలను ఎంతో డ్రమటిక్‌గా, పెద్ద సింఫొనీ స్థాయిలో వాయించేవారు. ఈ టెక్నిక్‌ల మాట ఎలా ఉన్నా సంగీత కారునిగా ఆయనది ఎంతో పరిక్వత చెందిన మేధస్సు. రాగ స్వభావాన్ని గంభీరంగా, హుందాగా, ఎటువంటి వెకిలి తనమూ లేకుండా వినిపించడం ఆయన ప్రత్యేకత. ఏ మాత్రమూ వేగాన్నీ, ఆర్భాటాన్నీ ప్రదర్శించకుండా స్వరకల్పనలో ఎంతో ఉద్వేగాన్నీ, ఆర్తినీ సునాయాసంగా సృష్టించేవారు. తాను పూర్తిగా రాగభావంలో లీనమ్కె, ప్రేక్షకుల ఉనికిని కూడా గమనించ కుండానే వారిని సంగీతపు అలలలో ఓలలాడించే వారు. ఆయన కచేరీకి ఎన్నిసార్లు వెళ్ళినా, అద్వితీయ మ్కెన ఆయన ప్రతిభ అందరినీ ఆశ్చర్య చకితులను చేస్తూ ఉండేది.

రవిశంకర్, హలీమ్ జాఫర్‌ఖాన్ వంటి సితార్ విద్వాంసులతోనూ, గోపాల్‌కృష్ణ వంటి విచిత్రవీణ కళాకారుల తోనూ జుగల్‌బందీ కచేరీలు చెయ్యడం ఆయన చేశారు. సూర్‌దాస్ భజనలకూ, ఇతర గీతాలకూ ఆయన పహాడీ మొదల్కెన హిందూస్తానీ రాగాల్లో స్వర రచన చేశారు. రేడియోలో అనేక గీతాలకు లలిత సంగీతం సమకూర్చారు. అందులో "న జానే క్యా లాచారీ హై" అనే హిందీ పాటను బాలమురళీకృష్ణ గుజరీతోడీ రాగంలో పాడారు. అలాగే దేవులపల్లివారి రచన "ఒదిగిన మనసున పొదిగిన భావము" అనే పాటకు శాస్త్రి మిశ్ర కాఫీ రాగంలో స్వర పరిచారు. చేశారు. ఢిల్లీలో రేడియో చీఫ్ ప్రొడ్యూసర్ గానూ, నేషనల్ ఆర్కెస్ట్రా కంపోజర్ కండక్టర్ గానూ ఆయన ఎన్నో అద్భుతమ్కెన సంగీత రచనలు చేసి వాద్యబృందాన్ని నిర్వహించారు. వాటిలో శిఖరారోహణం, భ్రమర విన్యాసం, సౌమ్య పురుష మొదల్కెనవి పేరు పొందాయి.

ఆయన 1942-50 మధ్యలో మద్రాసులోని జెమినీ స్టూడియోలో సాలూరు రాజేశ్వరరావుకు సంగీత దర్శకత్వంలో సహాయకునిగా ఉన్నారు. ఆ కాలంలోనే చిట్టిబాబు ఆయనకు శిష్యుడయాడు. 1951లో పి.బి.శ్రీనివాస్‌ను సినీ గాయకుడుగా పరిచయం చేసినది ఈమనే.. 1940లో తిరుచ్చి రేడియో కేంద్రంలో మొదటగా వీణ కచేరీ చేశాక ఆయనకు పేరు లభించ సాగింది. ఆకాశవాణి డైరక్టరేట్ లో సంగీత విభాగంలో చీఫ్ ప్రొడ్యూశర్ గా పనిచేసి, వైణికులుగా లబ్ధ ప్రతిష్ఠులైన శంకరశాస్త్రి ఢిల్లీలో సముచిత గౌరవాన్ని పొందారు.


న్యూయార్క్ లో, వీణావిద్వాన్ బిరుదుతో అమెరికా ప్రభుత్వం 1973లో సత్కరించింది. రష్యా, ఆస్ట్రియా దేశాలు ప్రత్యేక అతిథిగా గౌరవించాయి. ఐక్యరాజ్య సమితి, యునెస్కో అవార్డులు వరించాయి. ప్యారిస్, రోమ్‌లో జరిగిన పలు కచేరిల్లో పాల్గొని సత్కారాలు పొందారు. కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందించింది. రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్రసంగీత విద్యాంసునిగాను, టీటీడీ ఆస్థాన సంగీతకారునిగా పనిచేశారు. గుంటూరులో జరిగిన ఓ కార్యక్రమంలో స్వర్ణ కంకణ ధారులై, తిరిగి చెన్నైకి రైల్లో వెళుతూ, ఈమని 1987 డిసెంబర్ 23న రైలు ప్రయాణంలోనే కన్ను మూశారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల...

9440595494

# కవితా కళానిధి బలిజేపల్లి

## బలిజేపల్లి లక్ష్మీకాంతం జయంతి



కాలం ఎదైనా, ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. 20 వ దశ కారంభంలో ఒకరు నాటకీకరించిన కథనే స్వీకరించి పలువురు అనువదించ డం, అదే కథనే నాటకాలుగా రాయడం జరిగింది. నాటకాలలో పద్యాలకు, పాటలకు ప్రాధాన్యత అధికంగా ఇచ్చిన కాలమది. ఈ విధంగా పలు పలువురు రచయితలు అత్యధికంగా రాసి ప్రదర్శనలకు అవకాశం కల్పించిన నాటకం సత్య హరిశ్చంద్ర. అందునా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి హరిశ్చంద్ర నాటకం మిగుల ప్రజాదరణ పొందింది. ఎందరో నాటక రచయితలకు సినిమా నిర్మాత దర్శకులకు స్ఫూర్తిని కలిగించిన లక్ష్మీకాంత కవి గురించి తెలియ పరిచే చిరు ప్రయత్నం ఇది. బలిజేపల్లి లక్ష్మీకాంతం లేదా లక్ష్మీకాంత కవి (డిసెంబరు 23, 1881 - జూన్ 30, 1953) స్వాతంత్ర్య సమరయోధులు, అవధాని, నాటక రచయిత, రంగస్థల, సినిమా నటులు.

"తిరమై సంపదలెల్ల వెంట నొకరీతిన్"...'మాయామేయ జగంబె నిత్యమని, సంభావించి'... 'చతురంభోధి పరీత భూధరణీ రక్షాదక్ష' ... సాగిరావు ఏరికిన్ ఏసరికి యేపాటు విధించెనో... "దళమౌ పయ్యేదలో నడం గియు...లాంటి హరిశ్చంద్ర నాటకంలోని పద్యాల మాధుర్యాన్ని ఒకసారైనా ఆస్వాదించని తెలుగు నాటక అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ఇవి అన్నీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవి విరచిత 'సత్య హరిశ్చంద్రీయము' నాటకం లోనివే.

భారతీయ భాషల్లో 'హరిశ్చంద్ర' నాటకానికి ఒక ప్రత్యేక స్థానముంది. మూకీ యుగంలో నాలుగు సార్లు, టాకీ యుగంలో ఇరవై సార్లు వెండి తెర కెక్కిన ఒకే ఒక కథ ఇది. 1913లో చలనచిత్ర పితామహుడు దాదా సాహెబ్ ఫాల్కే 'రాజా హరిశ్చంద్ర' సినిమాను పూర్తిస్థాయి మూకీ చిత్రంగా మరాఠీలో నిర్మిం చిన తరవాత అదే కథను 'సత్య వాది రాజా హరిశ్చంద్ర' పేరుతో మరాఠీలోనే 1917లో లఘు చిత్రంగా నిర్మించారు. ఇదే మూల కథను 'సత్యవాది రాజా హరిశ్చంద్ర' పేరుతోనే రుస్తుంజీ ధోతీవాలా కూడా బెంగాలీ భాషలో నిర్మిం చాడు. తెలుగులో 1935లో ఒకసారి 1956లో మరొక సారి 1965లో చివరి సారి హరిశ్చంద్ర సినిమా వచ్చింది. ఇన్నిసార్లు ఇదే కథను సినిమాగా మలచడానికి కారణం... ఆ నాటికే ముందే ఆ నాటకం ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేయడమే. ఆ నాటక కర్త కవితా కళానిధి బలిజేపల్లి కావడం తెలుగు వాళ్లకు గర్వకారణం. ఆ నాటకంలోని పద్యాలు, సంభాష ణలు నాడు వెలుగు వారి నోళ్లలో నిరంతరం నానుతునే ఉండేవి.

1935లో తెలుగు తొలిటాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద' నిర్మించిన స్టార్ ఫిలిం కార్పొరేషన్ సంస్థ 'హరిశ్చంద్ర' సినిమాను తెలుగులో నిర్మించి నప్పుడు బలిజేపల్లి నాటకాన్ని స్ఫూర్తిగా తీసుకోవడం గమనార్హం. ఆ చిత్రానికి మాటలు, పాటలు, పద్యాలు బలిజేపల్లి కవే సమ కూర్చడం విశేషం.

1936లో అదే ఈస్ట్ ఇండియా కంపెనీ వారు సి. పుల్లయ్య దర్శకత్వంలో 'సతీ అనసూయ', 'ధృవ విజయము' జంట సినిమా లను నిర్మించారు. ఈ చిత్రాల నిర్మాణం కలకత్తాలోనే జరిగింది. ఈ చిత్రాలకు కథ, మాటలు, పాటలు, పద్యాలు రాసేందుకు బలిజేపల్లిని చిత్తజల్లు పుల్లయ్య కలకత్తాకు ఆహ్వానించారు. తెలుగులో వచ్చిన తొలిబాలల చిత్రం ధృవ విజయం కావడం విశేషం. 1938లో జయా ఫిలిమ్స్ సంస్థ చిత్రపు నరసింహారావు దర్శకత్వంలో తొలి చిత్రంగా 'కృష్ణ జరాసంధ' సినిమాను నిర్మించింది. వేలూరి శివరామశాస్త్రి రచించిన కథకు బలిజేపల్లి పాటలు, పద్యా లు సమకూర్చారు. 1939లో జగదీశ్ ఫిలిమ్స్, అధినేత వై.వి.రావు (యరగుడిపాటి వరద రావు) దర్శకత్వంలో 'మళ్ళీ పెళ్లి' అనే సాంఘిక చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రానికి మాటలు, పాటలు బలిజేపల్లి రాశారు.

1921-23 ప్రాంతాల్లో కాళ్ళకూరి నారాయణ రావు వరకట్న పిశాచిని నిరసిస్తూ 'వరవిక్రయం' అనే నాటకాన్ని రచించారు. ఆ నాటకానికి బలిజేపల్లి మాటల తోబాటు అందుకు అవసరమైన పాటలు కూడా రచించి మంచి స్క్రిప్టును తయారు చేశారు. పుల్లయ్య కోరికమీద అందులో బలిజేపల్లి పిసినిగొట్టు భూస్వామి 'సింగరాజు లింగరాజు' పాత్రను పోషించారు.

1940లో బలిజేపల్లి ఎ.వి.ఎం వారు నిర్మించిన 'భూకైలాస్', న్యూటన్ స్టూడియో తరపున వై.వి.రావు నిర్మాణ దర్శకత్వంలో వచ్చిన 'విశ్వమోహిని' సినిమాలకు సంభాషణలు సమకూర్చారు. శ్రీజగదీశ్ సంస్థ బ్యానర్ మీద దర్శకనిర్మాత సమర్పించిన రెండవ చిత్రం 'విశ్వమోహిని'. ఈ చిత్రానికి మాటలు, పాటలు సమకూర్చింది బలిజేపల్లి లక్ష్మీకాంతం.

1942లో "జీవన్ముక్తి" చిత్రానికి మాటలు పాటలు సమకూర్చిన బలిజేపల్లి 'రాజగురు' పాత్రను పోషించారు. బుర్రకథను ఆధారం చేసుకొని బాలనాగమ్మ' చిత్రాన్ని నిర్మించగా, బలిజేపల్లి అద్భుతమైన కథను సమకూర్చి, దానికి సంభా షణలు, పాటలు రాశారు. ఇందులో బలిజేపల్లి నవభోజరాజు పాత్రను పోషించడం విశేషం.

1944లో శ్రీజగదీష్ ఫిలిమ్స్ వై.వి.రావు 'తహసిల్దార్' అనే చిత్రాన్ని నిర్మించగా బలిజేపల్లి 'సీతయ్య', 'పానకాలు' అనే రెండు పాత్రలను పోషించారు. బలిజేపల్లి రచించిన నవల 'బ్రహ్మరథం' ఆధారంగా 1947లో శ్రీవెంకట్రామా పిక్చర్స్ బ్యానర్ మీద మీర్జాపురం రాజావారు ప్రథమ కానుకగా చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వంలో 'బ్రహ్మరథం' చిత్రాన్ని నిర్మించగా, చిత్రానికి కథ, మాటలు, పాటలు బలిజేపల్లి సమకూర్చారు.

బలిజేపల్లి కథ, మాటలు, పాటలు సమకూర్చి నటించిన చివరి సినిమా 'రక్షరేఖ' (1949). ఆర్. పద్మనాభన్ నిర్మించి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి, అంజలీదేవి, కస్తూరి శివరావు, వంగర వెంకటసుబ్బయ్య, కనకం, గంగారత్నం ముఖ్య తారాగణం. ఇందులో బలిజేపల్లి ప్రతాప మహారాజు పాత్రను పోషించారు. అక్కినేని ఆయన కొడుకు సుధాకరుడుగా నటించారు.

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా ఇటికంపాడులో 23 డిసెంబర్, 1881 సంవత్సరంలో నరసింహ శాస్త్రి, ఆదిలక్ష్మమ్మలకు జన్మించిన బలిజే పల్లి 30 జూన్,1953న కాళహస్తిలో పరమ పదించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

9440595494

## బహుభాషావేత్త పి.వి. నరసింహారావు

### పి.వి.నర్సింహరావు వర్ధంతి సందర్బంగా..



తెలంగాణ ముద్దు బిడ్డ పాములపర్తి వేంకట నరసింహారావు, బహుభాష కోవిదుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతూ పతనం అవుతున్న దశలో ప్రధాని పగ్గాలు చేపట్టి, చక్క దిద్దిన ధీశాలి. దక్షిణ భారతదేశం నుండి మొట్టమొదటిగా ప్రధాని పీఠం అధిష్టించిన వారు పీవీ నరసింహారావు, పీవీ నరసింహారావు తెలంగాణ ఖ్యాతి చాటి చెప్పిన మహా మేధావి, బహుభాషా కోవిదుడు. బహుముఖమైన వీరి ప్రతిభ అనన్య సామాన్యం, రాజకీయరంగంలో శాసనసభ్యుడిగా, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, ముఖ్యమంత్రిగా, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడిగా, కేంద్ర విదేశాంగ ప్రధానమంత్రిగా దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించిన మహా మేధావి, పీవీ నరసింహారావు, కవిగా అనువాదకుడిగా, పాత్రికేయుడిగా, కథకుడిగా , నవల రచయితగానే కాకుండా 14 భాషలు మాట్లాడగలిగిన బహుభాషావేత్తగా సుపరిచితులు,పీవి పుట్టింది. భూస్వామ్య కుటుంబంలోనే అయినా భూస్వామ్య పోకడలకు దూరంగా తనకు వారసత్వంగా సంక్రమించిన భూమిని భూదానోద్యమానికి దానమిచ్చి ఔదార్యాన్ని చాటుకున్నాడు. 1977లో పీవీ నరసింహారావు కేంద్ర రాజకీయాలు ప్రవేశించి హనుమకొండ నుండి లోకసభ సభ్యునిగా ఎన్నికై కీలకమైన హోం, విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. భారతదేశంలో సాహితీ పరిమళాలు వేదజల్లిన అతి కొద్ది మంది రాజకీయవేత్తలలో పీవీ నరసింహారావు ఒకరు 1948లో కాకతీయ పత్రిక స్థాపించి తొలి తరం పత్రిక రచయితలలో ఒకడయ్యాడు. కాకతీయ పత్రికలో "జయ" అనే మారుపేరు అనేక రచనలు చేశాడు. విశ్వనాథ సత్యనారాయణ రాసిన వేయి పడగలు, నవలను హిందీలోకి "సహస్రఫణ్ " పేరుతో అనువదించి ఇవి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందాడు. దేశ హితాన్ని కోరిన మహా మనిషి స్థితప్రజ్ఞుడు. దేశ ఆర్థిక వ్యవస్థను ఒడ్డుకు చేర్చిన అసామాన్యుడు. 23 డిసెంబర్ 2004లో గుండెపోటుతో కన్నుమూశాడు. పాములపర్తి వెంకట నరసింహారావు, భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన సేవలు సదా స్మరణీయాలు.

-దేవులపల్లి రమేశ్,

ఎంజేపీ, తెలుగు అతిథి ఉపాధ్యాయుడు.

9963701294

# వ్యవసాయం ఉద్యమంలా ముందుకు సాగాలి

## జాతీయ రైతు దినోత్సవం

జాతీయ రైతు దినోత్సవం డిసెంబర్ 23 న దేశవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. భారతదేశ ఐదవ ప్రధానమంత్రి, 'భారత దేశపు రైతుల విజేత' గా గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ రైతు దినోత్సవంగా జరుపు కుంటారు. చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశ పెట్టబడింది. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. చరణ్ సింగ్ మూడవ వర్ధంతి (1990, మే 29) సందర్భంగా భారత ప్రభుత్వం చరణ్ సింగ్ చిత్రంతో తపాలా బిళ్లను విడుదల చేసింది.

దేశాన్ని అనుక్షణం అప్రమత్తతతో కంటికి రెప్పలా కాపాడే సైనికులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే అన్నదాతలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. ఈ ప్రాధాన్యతను గుర్తించే దివంగత మలి ప్రధాని జై జవాన్... జై కిసాన్ అని నినదించారు. రైతును దేశానికి వెన్నుముకగా రైతులను అభివర్ణిస్తారు.


రైతు అహర్నిశలు శ్రమిస్తే గాని మనకు తినడానికి తిండి దొరకదు. అయితే ఆరు గాలం కష్టపడినా, శ్రమకు ఫలితం లభిస్తుందనే నమ్మకం ఏ నాడూ ఉండదు. లేదు. రైతులు అటు ప్రకృతి మీద ఆధారపడి జీవనం సాగించడం సర్వత్రా కనిపించేదే. అతివృష్టి, అనావృష్టి అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి తెస్తున్నాయి.

ఒత్తిళ్లు, నష్టాలు, వ్యవసాయ పనుల చాకిరీకి తట్టుకోలేక చాలామంది రైతులు వ్యవసాయానికి స్వస్తి పలుకు తున్నారు. వేసిన పంటలకు సరిగా దిగుబడి రాక అప్పుల బాధలు భరించలేక, సరైన సమయంలో రుణమాఫీ కాక, దిక్కుతోచని స్థితిలో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

కౌలు రైతులకైతే స్వంత భూమి కాక, వ్యవసాయ రుణాలు రాక, ప్రభుత్వ సహాయంకు నోచుకోక, యాజమాని కాకపోవడం వల్ల ప్రైవేటు రుణ సాయం దొరకక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పంటలు పండిస్తే దళారులు రైతుల శ్రమను చౌకగా కొని ఎక్కువ రేట్లకు కొనుగోలు దార్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు కూలీగా, దళారులు సంపన్నులుగా అవుతున్నారు. పంటల విషయంలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖలో సిబ్బంది కొరత రైతులకు అవగాహన లేమికి కారణం అవుతోంది.

కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు గత కాలంలో లాగా కాకుండా ప్రస్తుతం రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాయి. రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ, నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు బట్వాడా చేస్తున్నాయి. అయితే నకిలీ విత్తనాలు రాకుండా, గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వాలదే. సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి. రైతులు



దళారీల బారిన పడకుండా చూడాలి. రైతును వివిధ రకాలుగా మోసం చేసే వారిపై కఠిన చర్యలు గైకొనాలి. ప్రభుత్వ చేయూత, ఆర్థిక సాయం, సబ్సిడీలు, రుణ మాఫీలు, మార్కెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండి, గతంలో సాగునీటికి పడిన ఇబ్బందుల పరిస్థితి కొంత మెరుగుపడి, సేద్యానికి అవసరమయ్యే సాగు నీరు అధిక శాతం సరఫరా అవుతున్న వేళ...వ్యవసాయం ఉద్యమం రీతిలో ముందుకు సాగాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

- రామ కిష్టయ్య సంగన భట్ల...

9440595494

# కరీంనగర్ కమీషనరేట్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 22(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కొత్తపల్లి నందు తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆదివారంనాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు. ఈ సందర్బంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారానన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్, జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు. హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ బల్మూరి...



**జమ్మికుంట డిసెంబర్ 22 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట సీనియర్ జర్నలిస్ట్ ఎండి నసీరుద్దీన్ కుమారుడి వివాహం జరగగా ఆదివారం జమ్మికుంట లోని ఆయన నివాసంలో నూతన వధూవరులను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాధవరావు, సుంకరి రమేష్, పర్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బల్మూరి..



**జమ్మికుంట డిసెంబర్ 22 (ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం వర్గంలోని హుజూరాబాద్, కమలాపూర్ జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పర్యటించి ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజి సర్పంచ్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య సోదరుడు బుచ్చన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్సీ వెంకట్ మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు వున్నారు.

# నియోజకవర్గంలోని సమస్యలన్నీ గాలికి వదిలేశారు

## - ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలంలో పర్యటించారు

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబాన్ని, సెంటిమెంటును అడ్డుపెట్టుకొని గెలిచాడని, ఇష్టం వచ్చినట్లు ఆంబోతుల మాట్లాడితే ఊరుకోమని ఆంబోతు నోటికి తాళం వేస్తామని పరోక్షంగా హెచ్చరించారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. ఆదివారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామ పర్యటనకు వచ్చిన ఆయన ఇటీవల కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా ఎన్నికైన దేసిని ఐలయ్య గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన స్థానిక పార్టీ లీడర్లతో యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని, పార్టీ డెవలప్ కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజల సమస్యలను పక్కనపెట్టి కెసిఆర్ కుటుంబానికి భజన పరునుడిలా తయారయ్యారని, రైతు సమస్యల కోసం ప్రభుత్వం అసెంబ్లీలో చర్చిస్తుంటే ఫార్ములా రేసు పై, ఇతర సమస్యలపై కేసీఆర్ కుటుంబానికి సపోర్ట్ గా మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. దళిత స్పీకర్ ను అవమానించడం సరికాదని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ డెవలప్ కు, ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేస్తామని, నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ కాస్త మేతక అని నేను కాస్త రఫ్ అని ఎమ్మెల్యేకు దీటుగా సమాధానాలు ఇస్తామని చెప్పారు. ఇద్దరం కలిసి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి బాటలు వేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ని కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అరుకాల వీరేశలింగం, మార్కెట్ డైరెక్టర్ గట్టు శ్రీధర్ , శివ కృష్ణ,కొండ రమేష్, హనుమండ్ల ప్రసాద్, ఓదెలు, నర్సింగం, మొగిలిచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.





# బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్ష బరిలో కాగు నవీన్




**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) ప్రతీ మూడేళ్లు,లేదా ఐదేళ్ళకోసారి సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. దీనిలో భాగంగా ముందుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి ,బూత్ స్థాయి కమిటీల నియామకం ప్రక్రియ ప్రారంభం అయింది. ఆ తర్వాత మండల అధ్యక్షుల ఎన్నికలు పూర్తి చేసి ఈనెలాఖరులో జిల్లా కమిటీ అధ్యక్షుల ఎన్నికలను పూర్తి చేసి అనంతరం రాష్ట్ర, జాతీయ అధ్యక్షుల నియామకం ప్రక్రియ పూర్తి కావడం జరుగుతుంది .ఇది బీజేపీ పార్టీ రాజ్యాంగానుసారంగా జరిగే సంస్థాగత ఎన్నికల ప్రక్రియ. తొర్రూరు మున్సిపాలిటీ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసి బూత్ కమిటీల నిర్మాణం పూర్తి కావొస్తున్నదని వెంటనే మండల అధ్యక్షుల ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో తొర్రూరు పట్టణంలోని బీజేపీ శ్రేణులు, అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలోచాలా మంది అధ్యక్షుడు గా బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నారు ముఖ్యంగా తొర్రూరు పట్టణంలోని స్థానిక తిలక్ నగర్ కు చెందిన యువ నాయకుడు కాగునవీన్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపి అధిష్టానాన్ని, సీనియర్ నాయకులను కలిసి తన ప్రొఫైల్ ను అందించినట్లు సమాచారం. తొర్రూరు పట్టణానికి చెందిన కాగు నవీన్ 2012నుండి ఏబీవీపి కార్యకర్త 2012-13కాలేజీ ప్రెసిడెంట్ గా,2013-14,పట్టణ కార్యవర్గ సభ్యుడు గా,2014-15,డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ గా,2015-16,2016-17లో తొర్రూరు పట్టణ కార్యదర్శి గా పనిచేశారు. 2017-20వరకు బీజేవైఎం మానుకోట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా,2020-23వరకు బీజేవైఎం తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షుడు గా,2023నుండి నేటి వరకు బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తున్నారు. 2020 మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ తరుపున 16వ వార్డునుండి అతని తల్లి శ్రీమతి కాగు లక్ష్మి ని పార్టీ తరపున పోటీ చేయించడం జరిగింది. అనునిత్యం బీజేపీ పార్టీ కోసం పనిచేస్తూ తన సర్వస్వాన్ని పార్టీ కోసం అంకితం చేసిన కాగు నవీన్ మరియు మరికొంత మంది ఆశావహులు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం, ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా గెలవడం, రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన నేపథ్యంలో తొర్రూరులోబీజేపీఅధ్యక్షులఎన్నికలుఆసక్తి రేకేత్తిస్తున్నాయి అనేవార్తలు వినిపిస్తున్నాయి.

# అమెరికాలో అనుమానాస్పద స్థితిలో తెలుగు విద్యార్థి మృతి

## - కుటుంబ సభ్యులను పరామర్శించిన వొడితల ప్రణవ్





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో మాదన్నపేట గ్రామానికి చెందిన బండి రాజయ్య కుమారుడు బండి వంశీ గత సంవత్సరంఉన్నత చదువుల కోసం అమెరికాలో ఎమ్మెస్ చదివేందుకువెళ్ళాడు. కాంకోర్దియా సెయింట్పాల్వి విశ్వవిద్యాలయం మాగ్నోలియా ట్రైల్ ఈడెన్ ప్రేరీ, ఆప్ట్ 206, మిన్నెసోటా లొ ఉంటున్నాడు. అమెరికా వెళ్ళిన వంశీ శనివారం రోజున రాత్రి తాను ఉంటున్న అపార్ట్మెంట్ కింద సెల్లార్లో కారులొ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇట్టి విషయం ఆదివారం వారితల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జివొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శి%శీ%చారు. ప్రభుత్వపరంగా తొందరగా మృతదేహం రప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు.

# ఏసుక్రీస్తు సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్

## • డాక్టర్ అనురాధ - ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయం, అరుంధతి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నియోజకవర్గ స్థాయిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలకు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై క్రైస్తవ మత పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు కే. బెన్ ఫర్ లాజరస్, జి పరంజ్యోతి, జ్యోతి ఆర్నాల్డ్, రోజు లీనా, లిల్లీ ప్రసాద్, సన్నీ రేఖ డాక్టర్ అనురాధ-ఎమ్మెల్యే కవ్వంపల్లిని సన్మానించి ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... సమాజంలో సమానత్వం, శాంతి స్థాపన కోసం కృషి చేసి ఏసుక్రీస్తు మానవాళికి ఇచ్చిన అద్భుత సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్ పండుగ పరమార్థమని, మనిషిని చంపే మతాలు మనకొద్దు, మార్గం చూపే మతాలే కావాలన్న క్రీస్తు బోధనలను విశ్వవ్యాప్తం చేస్తూ మంచికి బాటలు వేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి అభిప్రాయపడ్డారు. డాక్టర్ అనూరాధ మాట్లాడుతూ..... అన్ని మతాల పండుగలలాగ క్రిస్మస్ వేడుకలను కూడా ఘనంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించడంతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంచి సంప్రదాయానికి నాంది పలికారని కొనియాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని క్రైస్తవులకే కాక యావత్తు మానవాళికి మనుషులను ప్రేమించాలి, వారి తప్పులను క్షమించాలని బోధించిన శాంతి దూత ఏసుక్రీస్తని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాస్టర్ తియోతి జయరాజ్, రెవ.రెడ్డిమల్ల ప్రసాద్, ప్రిన్స్ వెస్లీ, మామిడి మంజుల అనిల్, కె.రోజిలిన బెన్ హర్ , కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, గోపగాని బస్వాగౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, ముద్దసాని సులోచన-శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్, నోముల అనిల్, అంతగిరి వినయ్ కుమార్‌తో పాటు పలువురు రెవెన్యూ,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గడ్డం వెంకట్ స్వామి ( కాక) 10వ వర్ధంతి...



**ఇల్లందకుంట డిసెంబర్ 22 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కాకా పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి గారి 10 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు కాకా అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనకడు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు అని, రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి,గోలి కిరణ్ పెద్ది కుమార్ ,రాజబాబు, కొమురయ్య, రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనవుతా

## - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి




**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసి గెలిపించాలో ఆలోచించుకోవాలని, తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల గొంతుకనవుతానని పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం రాత్రి డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రఘు రెడ్డి లతో కలిసి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా పనిచేసిన నాయకులు ఉపాధ్యాయుల సమస్యలను గాలికి వదిలేసారని దుయ్యబట్టారు. వారి నిర్వాకం వల్ల 9 ఏళ్లలో ఒక్క ఉపాధ్యాయ నియామకం చేపట్టలేదని, ఉపాధ్యాయులకు ఒకటవ తేదీన జీతాలు పడే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడంలో గత ఎమ్మెల్సీలు విఫలమయ్యారని తెలిపారు. 317 జీవో తో ఉపాధ్యాయులు స్థానికత కోల్పోయారని, జీఓ తో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి పక్షాన మండలిలో మాట్లాడే సాహసం చేయలేదన్నారు. ఉపాధ్యాయులను మోసగించిన నాయకులకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. తన ప్రత్యేక కృషి వల్లే భాషా పండితులకు పదోన్నతులు లభించాయని, వేతనాలు ఒకటవ తేదీనే ర0చన్ గా పడుతున్నాయని గుర్తు చేశారు. తన అభ్యర్థిత్వానికి 36 ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధనకు కృషి చేస్తానని, 317 జీవో రద్దుకు పాటుపడతానని, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుత ప్రభుత్వంతో మాట్లాడి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే సత్తా తెలంగాణ పిఆర్టియుకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమామ్ మహమ్మద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చక్రారెడ్డి, భూపతి సింగ్, ఓం ప్రకాష్, వివేక్, శ్యాంబాబు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఇల్లు దగ్ధం..

**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి ):** జగిత్యాల జిల్లా గ్రామీణ మండలంలోని పొలాసలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ కారణంగా గంగారం అనే వ్యక్తి ఇంటికి మంటలు అంటుకుని పూర్తిగా కాలిపోయింది.ఇంట్లో లేని సమయంలో ప్రమాదం, జరిగింది.మల్లన్నపేటలోని మల్లికార్జున స్వామి దేవాలయాన్ని దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇంట్లో ఎవరూ లేకపోవడం వలన ప్రాణ నష్టం తప్పినప్పటికీ, అగ్ని ప్రమాదం వల్ల రూ. 8లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేయబడింది.సమాచారం అందిన వెంటనే ఫైర్ సిబ్బంది స్పందించి,మంటలు చెలరేగిన వెంటనే స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ అప్పటివరకు ఇంట్లోని బహుముఖ ఆస్తి పూర్తిగా దగ్ధమైంది.ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబానికి సహాయం అందించేందుకు స్థానికులు, ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నారు..

## ఇంజనీరింగ్, వెల్డింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**జగిత్యాల( ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి ):** జగిత్యాల జిల్లా ఇంజనీరింగ్ అండ్ వెల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు ఎన్నుకొని ఆదివారం రోజున ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అధ్యక్షునిగా అందే శివప్రసాద్ . ప్రధాన కార్యదర్శిగా మల్యాల మల్లేశం, కోశాధికారిగా పొలాస ప్రభాకర్ ను ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకోన్నారు.. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి ఘనంగా శాలువా లతో సత్కరించారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు అందే శివప్రసాద్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. తమను బాధ్యతాయుత తో ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు..

## ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతనకార్యవర్గం ఏకగ్రీవం..

### - అధ్యక్షులుగా లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా పుల్లూరి దేవయ్య, ఎండి రహీం

**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి ):** జగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా చింతకింది లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శిగా మార్గం మహేష్, ఉపాధ్యక్షులుగా పుల్లూరి దేవయ్య, ఎండి రహీం, సహాయ కార్యదర్శిగా చిరుమల్ల వజ్ర లింగం, ప్రచార కార్యదర్శిగా కుందారపు ప్రభాకర్, కోశాధికారిగా వెలుమలపల్లి చిరంజీవి, గౌరవ అధ్యక్షులుగా ఎండి అఖిల్, నోముల నరసింహారెడ్డి ఎద్దులాపురం దయాకర్, ముఖ్య సలహాదారులుగా మిన్నేని చంద్రప్రకాష్ రావు ,బండ్ల కిషన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఎన్నుకోబడ్డ కార్యవర్గాన్ని సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీపతి, మహేష్ లు మాట్లాడుతూ జర్నలిస్ట్ సమస్యలపై మాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తామని పేర్కొన్నారు.ఏకగ్రీవంగా ఎన్నుకున్న తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే జి .ఎస్ .ఆర్.



**భూపాలపల్లి. (ది క్రైమ్ న్యూస్ )డిసెంబర్ -22** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఖండించారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్వహించిన నిరసనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి పార్లమెంట్ లో అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని పదే పదే ప్రస్తావించడం కంటే అందుకు బదులుగా ఏదైనా దేవుణ్ణి స్మరించుకుంటే స్వర్గం దొరుకుతుందని మాట్లాడటం దేశ ప్రతిష్టతకు మంచిది కాదని అన్నారు. వెంటనే వారి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 4.98 లక్షల విలువైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్.



**భూపాలపల్లి( ది క్రైమ్ న్యూస్) డిసెంబర్- 22.** శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 19 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు నాలుగు లక్షల 98 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అనంతరం మండలంలోని పలువురు రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వరి విత్తనాల బ్యాగులను ఎమ్మెల్యే అందజేశారు.

## 'నాగన్న పదాలు' పుస్తకావిష్కరణ

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో నమిలికొండ నాగేశ్వర్ రావు రాసిన 'నాగన్న పదాలు కవితా సంపుటి' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కవుల సంఘం అధ్యక్షుడు సుతారపు వెంకటనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య విచ్చేశారు. పుస్తకావిష్కరణ చేసిన అనంరతం ఆయన మాట్లాడుతూ.. నాగేశ్వరరావు రచించిన 'నాగన్న పదాలు' పుస్తకంలో సామాజికంగా ఎన్నో విషయాలను ఆవిష్కరించారని, ఇవి సమాజ హితం కోసం ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయని అన్నారు. భారతీయ, తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన అనేక విషయాలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ కవుల సంఘ కోశాధికారి దొంతర బోయిన దైవదీనం, సంఘం కార్యవర్గ సభ్యులు మిద్దె సురేష్, సంపంగి నర్సింహ్మా, బీసీ సంఘం నాయకులు నిరంజన్, బాలయ్య, బెక్కంటి గణేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంభాల్‌లో కొనసాగుతున్న తవ్వకాలు.. బయటపడిన 150 ఏళ్ల నాటి మెట్ల బావి



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని చందౌసి ప్రాంతంలో ఒక మెట్ల బావిని ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) బృందం గుర్తించింది. సంభాల్ జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా ఆదివారం ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు. 400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో150 ఏళ్ల నాటి 'బావోలి'ని కనుగొన్నట్లు చెప్పారు. ఈ మెట్ల బావి చుట్టూ నాలుగు గదులతో కూడిన పాలరాతి నిర్మాణాలు, కొన్ని అంతస్తులు ఉన్నాయని వివరించారు. 'ఈ అహ్-బావోలి తలాబ్‌ను బిలారి రాజు తాత కాలంలో నిర్మించినట్లు తెలుస్తున్నది. రెండు, మూడు అంతస్తులు పాలరాతితో, పై అంతస్తులు ఇటుకలతో నిర్మించారు. తవ్వకం చుట్టూ నాలుగు గదులు ఉన్నాయి' అని మీడియాతో అన్నారు.కాగా, శనివారం స్థానికంగా సమావేశం నిర్వహించిన తర్వాత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో అక్కడ తవ్వకాలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా తెలిపారు. మెట్ల బావిని గుర్తించిన నిర్మాణం పూర్తిగా మట్టితో కప్పి ఉందని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది మట్టిని తొలగిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం 210 చదరపు మీటర్లు మాత్రమే బయట పడిందని తెలిపారు. మిగిలిన ప్రాంతం ఆక్రమణలో ఉందన్నారు. ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## క్రియాయోగ ధ్యానంతో సాఫల్యవంతమైన జీవితం..!!




**హైదరాబాద్:** ప్రాచీన భారతీయ రుషి పరంపర నుంచి వరంగా వచ్చిన సనాతన క్రియాయోగ ధ్యానం అభ్యసించడం ద్వారా ఆనందకరమైన, సాఫల్యవంతమైన జీవితం సాధ్యమని యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు స్వామి స్మరణానంద తెలిపారు. ఈ ధ్యానం ద్వారా శారీరక రుగ్మతలు తొలగి, మానసిక వైఫల్యాలు అధిగమించి ఆధ్యాత్మిక అజ్ఞానాన్ని తొలగించుకోగలుగుతారని ఆయన చెప్పారు.ఈ ధ్యానం ద్వారా నిశ్చలత్వం ఏర్పడి ఉత్తమ నిర్ణయాలు తీసుకోగలుగుతారని ఆయన అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ ప్యారడైజ్ సమీపంలోని ఆర్య వైశ్య అభ్యుదయ సంఘం హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి స్మరణానంద ప్రసంగించారు. క్రియాయోగం శాస్త్రీయమైనదని, దీని అభ్యాసం ద్వారా శాస్త్రీయ ఫలితాలు సాధ్యమని ఆయన తెలిపారు.

క్రమబద్ధంగా ఈ ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతతో పాటు భగవదాన్వేషణలో సత్వర పురోగతి సాధ్యమని ఆయన తెలిపారు.పరమహంస యోగానంద స్థాపించిన వైఎస్ఎస్ క్రియాయోగ పాఠాలు, అందులో పేర్కొన్న పద్ధతులు సాధకులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. వైఎస్ఎస్ పాఠాల ద్వారా ప్రయోజనం పొందాలని స్వామి స్మరణానంద సాధకులకు సూచించారు. కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు, క్రియోయోగులు వేలాదిగా పాల్గొన్నారు.

## వాట్సాప్ యూజర్లపై పెగాసస్ నిఘా




**న్యూయార్క్:** వాట్సాప్ వినియోగదారుల డివైజ్‌లలో అక్రమంగా పెగాసస్ స్పైవేర్‌ను జొప్పించిందని ఆరోపిస్తూ ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ సంస్థపై మెటా దాఖలు చేసిన కేసులో అమెరికా కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వాట్సాప్ వినియోగదారుల డివైజ్‌ల హ్యాకింగ్‌కు ఎన్ఎస్ఓ గ్రూప్‌దే బాధ్యత అని స్పష్టం చేసింది. వాట్సాప్‌లోని బగ్‌ను ఉపయోగించుకొని అక్రమంగా స్పైవేర్‌ను జొప్పించిందని ఎన్ఎస్ఓ గ్రూప్‌పై మెటా సంస్థ 2019లో అమెరికా కోర్టును ఆశ్రయించింది.ఈ కేసును విచారించిన న్యాయమూర్తి ఫిల్లిస్ హామిల్టన్.. 1400 మంది వాట్సాప్ వినియోగదారుల డివైజ్‌లు లక్ష్యంగా మారడానికి పెగాసస్ స్పైవేర్ తయారుచేసిన ఎన్ఎస్ఓ గ్రూప్‌దే బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సంస్థ సంబంధిత చట్టాల్లోని నిబంధనలను ఉల్లంఘించిందని పేర్కొన్నారు. కోర్ట్ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ హర్షం వ్యక్తం చేయగా, ఎన్ఎస్ఓ గ్రూప్ స్పందించలేదు.భారత్‌లోనూ పెగాసస్ ప్రకంపనలుపెగాసస్ స్పైవేర్ ఉదంతం భారత్‌లోని ప్రకంపనలు రేపిన సంగతి తెలిసిందే. 300 భారతీయ మొబైల్ నెంబర్లపై పెగాసస్‌ను వినియోగించారని 2021లో వార్తలు వచ్చాయి. ఇందులో అప్పటి ఇద్దరు కేంద్రమంత్రులు, ముగ్గురు ప్రతిపక్ష పార్టీల నేతలు, జర్నలిస్టులు, వ్యాపారులు ఉన్నట్టు ఆరోపణలు సంచలనం రేపాయి. అయితే, ఈ ఆరోపణలకు ఆధారాలు లేవని అప్పటి ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ పార్లమెంటులో ప్రకటించారు. ఇప్పుడు అమెరికా కోర్టు తీర్పు నేపథ్యంలో మరోసారి దేశంలో పెగాసస్ స్పై వేర్ చర్చనీయాంశంగా మారింది.

## మెరుగైన సేవలందించాలి వినియోగదారులకు



**హైదరాబాద్:** సకాలంలో మెరుగైన సేవలందించేందుకు అధికారు లు ప్రత్యేక దృష్టి సారించాలని న్యూఢిల్లీకి చెందిన కేంద్ర జా యింట్ సెక్రటరీ, చీఫ్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ డాక్టర్ కేజే శ్రీనివాస సూచించారు. శనివారం భువనగిరి పట్టణంలో హెడ్‌పోస్టాఫీస లో ఉన్న పాస్‌పోర్ట్ సేవా కార్యాలయాన్ని ఆయన సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలకు వెళ్లేందు కు వినియోగదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న సందర్భంలో వారికి సత్వరమే మెరుగైన సేవలందించేందుకు అధికారులు సహకరించాలన్నారు. జిల్లాకేంద్రంలోని భువనగిరిలో పాస్‌పోర్ట్ కేంద్రం ఏర్పాటుతో పరిసర జిల్లాలు అయిన మేడ్చల్ మల్కాజిగిరి, జనగాం, హనుమకొండ, నల్లగొండ, వరంగల్, సిద్దిపేటలకు చెందిన వినియోగదారులకు సకాలంలో సేవలందించాలన్నారు. ప్రస్తుతం ఈ పాస్‌పోర్ట్ కేంద్రంలో రోజుకు సుమా రు 40నుంచి 45 స్లాట్లకు సంబంధించి పాస్‌పోర్ట్‌లకు క్లియరన్స్‌లు ఇస్తున్నామని, దీనిని 90 స్లాట్లకు పెంచేందుకు సత్వర చర్య లు తీసుకుంటామన్నారు. ముందుగా ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ జొన్నలగడ్డ స్నేహజ, రెడ్డి, సిబ్బంది ఉన్నారు.


# ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదు డీజీపీ జితేందర్



**హైదరాబాద్:** ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని తెలంగాణ డీజీపీ జితేందర్ వ్యాఖ్యానించారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. సంధ్య థియేటర్ ఘటనపై స్పందించారు. తాము వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని పౌరుల భద్రత, రక్షణ అన్నింటికంటే ముఖ్యమని స్పష్టం చేశారు.ఆయన హీరో కావొచ్చు కానీ క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకోవాలని డీజీపీ వ్యాఖ్యానించారు. చట్టప్రకారమే తాము యాక్షన్ తీసుకున్నామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పౌరుల భద్రతకు మంచిది కాదన్నారు. ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని స్పష్టం చేశారు.మరోవైపు సినీ నటుడు మోహన్‌బాబు వ్యవహారంపై కూడా డీజీపీ జితేందర్ స్పందంచారు. మీడియా ప్రతినిధులపై దాడి నేపథ్యంలో.. చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ఫైర్.సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. ఈనెల 4న సంధ్య థియేటర్ తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడి కోమాలో ఉన్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ అంశంపై అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి స్పందింస్తూసంధ్య థియేటర్‌కు వెళ్లేందుకు ఒక్కటే దారి ఉందని, అక్కడికి రావొద్దని పోలీసులు చెప్పినా హీరో అల్లు అర్జున్ లెక్కచేయకుండా వచ్చారని సీఎం తెలిపారు.హీరో అల్లు అర్జున్ ఒక రోజు జైలుకు వెళ్లి వస్తే హీరోలు, నిర్మాతలు, సినిమా వాళ్లు వెళ్లి పరామర్శించారన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన చిన్నారిని చూసేందుకు ఒక్కరూ కూడా ఆసుపత్రికి వెళ్లలేదన్నారు. ఒకపూట జైలుకు వెళ్లిన హీరోను మాత్రం కాళ్లు చేతులు పోయిన మనిషిని చూడటానికి వెళ్లినట్లు వెళ్లారని మండిపడ్డారు. ఓ మహిళ ప్రాణం పోయిందని, ఆమె కుమారుడు ప్రాణాలతో పోరాడుతున్నాడన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారు.మరోవైపు సీఎం వ్యాఖ్యల తర్వాత అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ పేరు ప్రసా_్తవించకుండానే.. కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు. తన క్యారెక్టర్ అసాసినేషన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. సంధ్య థియేటర్ తొక్కిసలాటపై తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. రోడ్ షో చేసుకుంటూ వెళ్లామనడం సరికాదన్నారు.అనుమతి లేకుండా వెళ్లామన్నది తప్పుడు ఆరోపణ అని అల్లు అర్జున్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వంతో తనకు ఎలాంటి వివాదం లేదన్నారు. సినిమా ఇంత పెద్ద హిట్టు అయినా... ఆ సక్సెస్ ను ఆస్వాదిం చలేకపో తున్నా నన్నారు. 15 రోజులుగా ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేకపోతున్నానని అన్నారు. తొక్కిసలాట గురించి మరుసటి రోజే తనకు తెలిసిందన్నారు.అల్లుఅర్జున్ కు బాసటగా బండి సంజయ్:అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం వ్యాఖ్యలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగ బట్టినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య ముగిసిన తరువాత అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని సినిమా లెవల్ లో కథ అల్లి మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గు చేటన్నారు.

ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ అన్న బండి సంజయ్ గతంలో బీఆర్ఎస్ పంచన చేరి ఆ పార్టీని నిండా ముంచిందన్నారు. ఆ పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ కు అదే గతి పడుతుందని దుయ్యబట్టారు. గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు చస్తుంటే ఏనాడైనా పరామర్శించారా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీకో న్యాయం ఇతరులకు ఒక న్యాయమా? అని నిలదీశారు. ఇకనైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలను వీడాలని హితవు పలికారు.అల్లు అర్జున్‌ని టార్గెట్ చేయడం సరికాదని ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరి అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన ప్రేరేపించింది కాదన్న ఆమె.... అనుకోకుండా జరిగిన ఘటన అని చెప్పారు. ఈ కేసులో ఇతరులను అరెస్ట్ చేయకుండా, 11గా ఉన్న అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేయడం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడ్డారు.

## విదేశాలకు వెళ్లినప్పుడు డ్రైవింగ్ చేయాలనుకుంటే ఇండియాలోనే ఇలా ఈజీగా పర్మిషన్ తీసుకోవచ్చు!



**హైదరాబాద్:** అతి త్వరలో విదేశాలకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే అక్కడ కూడా డ్రైవింగ్ చేయాలని మీరు అనుకుని ఉండవచ్చు. విదేశీ రోడ్లపై కారులో డ్రైవ్ చేస్తూ వెళ్తే అదో కిక్కు. కానీ ఇందుకోసం మీకు పర్మిషన్ కావాలి. ఎందుకంటే ఎవరు పడితే వారు విదేశీ రోడ్లపై డ్రైవింగ్ చేస్తే కుదరదు. అందుకోసం మీకు అనుమతి ఉండాలి. అక్కడ డ్రైవింగ్ చేసేందుకు ఐడీపీ అవసరం. ఐడీపీ అంటే ఇంటర్నేషనల్ డ్రైవింగ్ పర్మిట్. దీని వల్ల విదేశాల్లో డ్రైవింగ్ చేయవచ్చు.ఐడీపీ భారతదేశ డ్రైవింగ్ లైసెన్స్‌తో జతచేసిన అధికారిక పత్రం. ఇది అనేక దేశాలలో గుర్తింపు పొందింది. భారతదేశంలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ పర్మిట్ తీసుకోవడం సులువే. దానిని ఎలా అప్లై చేయాలో చూద్దాం.. ఐడీపీ పొందడానికి మీకు ఇప్పటికే చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉండాలి. ఇది కాకుండా, సంబంధిత దేశానికి చెందిన మీ పాస్‌పోర్ట్, వీసాను కలిగి ఉండటం అవసరం. మీరు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, ఇతర గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్, ఫారం 4%ూ% (ఐడీపీ అప్లికేషన్ ఫారమ్), హెల్త్ సర్టిఫికేట్, ఫీజు చెల్లింపు రసీదుని కలిగి ఉండాలి.ఐడీపీ పొందేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా దాని ఆఫ్‌లైన్ ప్రాసెస్ గురించి చుద్దాం.. సమీప ప్రాంతీయ రవాణా కార్యాలయాన్ని(ఆర్టీఓ)కు వెళ్లాలి. ఫారం 4 సరిగ్గా నింపాలి. అవసరమైన అన్ని పత్రాలు, దరఖాస్తు ఫారమ్‌లను ఆర్టీఓకి సమర్పించండి. ఇంటర్నేషనల్ డ్రైవింగ్ పర్మిట్ కోసం నిర్ణీత రుసుం జమ చేయాలి. అప్లికేషన్, డాక్యుమెంట్‌ల వెరిఫికేషన్ తర్వాత ఐడీపీ కొన్ని రోజుల్లో జారీ చేస్తారు.ఇక ఆన్‌లైన్ అప్లికేషన్ విషయానికి వస్తే.. రాష్ట్రంలో ఆన్‌లైన్ సౌకర్యం అందుబాటులో ఉంటే రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి. వెబ్‌సైట్‌లో అవసరమైన సమాచారాన్ని అందించడం ద్వారా మీ ఖాతాను క్రియేట్ చేయాలి. ఫారమ్ 4ఆన్‌లైన్‌లో నింపాలి. అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయాలి. ఆన్‌లైన్ మోడ్ ద్వారా దరఖాస్తు రుసుం సమర్పించాలి. సమర్పించిన అప్లికేషన్ ప్రింటవుట్ తీసుకొని దానిని ట్రాక్ చేయండి. నిర్ణీత గడువులోగా సంబంధిత చిరునామాకు ఐడీపీ పంపిస్తారు.ఐడీపీ సాధారంగా 1 సంవత్సరం వరకు చెల్లుబాటు అవుతుంది. దాని చెల్లుబాటు వ్యవధి గడువు ముగిసినట్లయితే మీరు మళ్లీ దరఖాస్తు చేయడం ద్వారా దాన్ని పునరుద్ధరించాలి. ప్రతి దేశానికి వేర్వేరు ఐడీపీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసే ముందు అన్ని డాక్యుమెంట్‌లు సరిగ్గా ఉంచుకోవాలి. దరఖాస్తు సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ చెల్లుబాటు గడువు ముగిసి ఉండొద్దు.పరివాహన్ వెబ్‌సైట్‌లోనూ దీనికోసం అప్లై చేసుకోవచ్చు. దేశం వెలుపల నాలుగు చక్రాల లేదా ద్విచక్ర వాహనాన్ని నడపడానికి చట్టపరమైన పత్రం ఐడీపీ. ఐడీపీ ముఖ్య ఉద్దేశం మీ డ్రైవింగ్ అధికారాలను అంతర్జాతీయంగా గుర్తించడం. అనేక కార్ల అద్దె కంపెనీలకు తప్పనిసరి. చట్టానికి అనుగుణంగా ఉండేలా చేస్తుంది. భారతదేశంలో జారీ చేసిన చెల్లుబాటు అయ్యే భారతీయ డ్రైవింగ్ లైసెన్స్‌ని కలిగి ఉండాలి. దరఖాస్తు చేసిన తేదీ నుండి ఆరు నెలల కనీస చెల్లుబాటుతో చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ కలిగి ఉండటం తప్పనిసరి. దీనికి అప్లై చేసేటప్పుడు రేషన్ కార్డ్, విద్యుత్ బిల్లు లేదా టెలిఫోన్ బిల్లు వంటి అందించాలి.

# మీ భార్యకు కొత్త స్కూటీ గిఫ్ట్‌గా ఇవ్వాలని చూస్తే.. వీటిపై ఓ లుక్కేయండి

**హైదరాబాద్:** మహిళలకు స్కూటీ ఉంటే ఇంట్లో చాలా పనులకు వాడుకుంటారు. పిల్లలను స్కూల్ నుంచి తీసుకురావడం, మార్కెట్‌కు వెళ్లి కావాల్సిన వస్తువులు తీసుకువచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది. బైకులు పురుషులకు కంఫర్ట్‌గా ఉంటాయి. స్కూటీలకు మహిళలు డ్రైవింగ్ చేసేందుకు బాగుంటాయి. ఎలాంటి ఇబ్బంది లేకుండా నడుపుతారు. రోజువారీ వినియోగానికి టూ వీలర్ అవసరం. మీరు కూడా మీ భార్యకు కొత్త స్కూటర్ కొనివ్వాలనుకుంటే.. మీ కోసం మంచి ఆప్షన్స్ ఉన్నాయి. ఎలాంటి స్కూటర్ గిఫ్ట్‌గా ఇస్తే బాగుంటుందో చూద్దాం.. వారి వివరాలు తెలుసుకుందాం.హోండా యాక్టివా హోండా యాక్టివా చాలా ఫేమస్ స్కూటీ. హోండా యాక్టివా 6జీ ఈ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ.76,684 నుండి రూ.82,684 వరకు కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంది. ఇది 7.84 హార్స్ పవర్, 8.90 ఎన్ఎం గరిష్ట టార్క్‌ని విడుదల చేసే 109.51 పెట్రోల్ ఇంజన్‌ని కలిగి ఉంది. యాక్టివా 6జీ డీసెంట్ బ్లూ మెటాలిక్, పర్ల్ సైరన్ బ్లూ, బ్లాక్,



రెబెల్ రెడ్ మెటాలిక్, మ్యాట్ యాక్సిస్ గ్రే మెటాలిక్ వంటి వివిధ కలర్ ఆప్షన్స్‌లో దొరుకుతుంది. ఇది పూర్తి అనలాగ్ కన్సోల్, ఏసీజీ స్టార్టర్, ఇంజిన్ కిల్ స్విచ్, ఇంటిగ్రేటెడ్ పాస్ స్విచ్‌తో సహా వివిధ ఫీచర్లను కలిగి ఉంది.

హీరో జూమ్హీరో జూమ్ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ.71,484 నుండి రూ.80,967 మధ్య ఉంటుంది. ఇది 110.9 %ఛ% పెట్రోల్ ఇంజన్‌తో 8.15 పీఎస్ హార్స్ పవర్, 8.70 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను విడుదల చేస్తుంది. హీరో జూమ్ స్కూటర్ పూర్తి డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్, బ్లూటూత్ కనెక్టివిటీ, యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్, ప్రొజెక్టర్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్ వంటి అనేక ఫీచర్లతో వస్తుంది. సేఫ్టీ కోసం డిస్క్/డ్రమ్ బ్రేక్ ఉంటుంది.టీవీఎస్ స్కూటీ జెస్ట్టీవీఎస్ స్కూటీ జెస్ట్ గురించి చూస్తే.. దీని ధర రూ.74,676 నుండి రూ.76,439 ఎక్స్-షోరూమ్ వరకు ఉంటుంది. ఇందులో 109.7 సిసి ఎయిర్-కూల్డ్ సింగిల్ సిలిండర్ పెట్రోల్ ఇంజన్ ఉంటుంది. ఇది 7.8 పీఎస్ హార్స్ పవర్, 8.8 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. స్కూటీ జెస్ట్ అనలాగ్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్‌తో సహా అనేక ఫీచర్‌లను కలిగి ఉంది. మ్యాట్ బ్లాక్, మ్యాట్ బ్లూ, మ్యాట్ పర్పుల్‌తో సహా వివిధ ఆప్షన్స్‌తో అందుబాటులో ఉంది. ఇది 103 కిలోల బరువు, 5 లీటర్ల కెపాసిటీ గల ఇంధన ట్యాంక్‌తో ఉంటుంది.

# తాటతీస్తాం..హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సీరియస్ వార్నింగ్


**హైదరాబాద్:** బౌన్సర్లకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పబ్లిక్‌ను ఎక్కడైనా తోసివేస్తే తాటతీస్తామని స్పష్టం చేశారు. బౌన్సర్ల తీరుకు సెలబ్రిటీలదే బాధ్యత అని చెప్పారు. ముఖ్యంగా యూనిఫాంలో ఉన్న పోలీసులను టచ్ చేసినా.. ఆ తర్వాత పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బౌన్సర్లను సప్లై చేసే ఏజెన్సీలు కూడా బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

పోలీసులు ఏం చెప్పారు..సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి హైదరాబాద్ పోలీసులు వీడియో విడుదల చేశారు. బయట తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని అల్లు అర్జున్‌కు చెప్పేందుకు ప్రయత్నించామని.. మేనేజర్ తాను చెప్తా అన్నాడని వెల్లడించారు. దయచేసి థియేటర్ నుంచి వెళ్లిపోండి అని అల్లు అర్జున్‌కు డీసీపీ నేరుగా వెళ్లి చెప్పారని వివరించారు. తొక్కిసలాట విషయం అల్లు అర్జున్ దృష్టికి తీసుకెళ్లానని, మహిళ చనిపోయింది, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని చెప్పానని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ వెల్లడించారు. అప్పుడు సినిమా మొత్తం చూశాకే తాను వెళ్తానని అల్లు అర్జున్ అన్నాడని చెప్పారు.హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సంధ్య థియేటర్‌లో పుష్ప2 విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై తెలంగాణ అసెంబ్లీలోనూ చర్చ జరిగింది. సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ మాట్లాడిన తర్వాత.. అల్లు అర్జున్ కూడా



మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని వాపోయారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.బన్నీ ఏమన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తనను బాధించాయని అల్లు అర్జున్ వ్యాఖ్యానించారు. రోడ్ షో చేశామని చెప్పడం సరికాదన్నారు. అనుమతి లేకుండా వెళ్లామన్నది తప్పుడు ఆరోపణ అన్నారు. ప్రభుత్వంతో తనకు ఎలాంటి వివాదం లేదని పునరుద్ఘాటించారు. సినిమా ఇంత పెద్ద హిట్టు అయినా.. ఆ సక్సెస్‌ను ఆస్వాదించలేకపోతున్నా అని చెప్పారు. 15 రోజులుగా ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేకపోతున్నానని..తెలిసిందన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి



**వరంగల్ : డిసెంబర్ 22,:**సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై అంబేద్కర్ ఫోటో పెట్టి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియుజిల్లా అధ్యక్ష - కార్యదర్శులు ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పార్లమెంట్లో రాజ్యాంగం మీద చర్చ జరుగుతుంటే అమిత్ షా పార్లమెంట్లో పదేపదే అంబేద్కర్ పేరును ఉచ్చ రించడము ఫ్యాషన్ అయిపోయిందని అంబేద్కర్ పేరు కాదు దేవుణ్ణి తలుచుకుంటే పుణ్యం వస్తది, స్వర్గానికి పోతారని వ్యంగ్యాస్త్రాలతో మాట్లాడడం జరిగింది. భారత దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో రాజ్యాంగాన్ని, చట్టాలను నిర్మించిన ఒక గొప్ప మేధావిని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చి ఈ దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, కొత్త రాజ్యాంగాన్ని సృష్టించాలన కుటిల బుద్ధితో అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది.

రాజ్యాంగంలో కొత్త చట్టాలను తీసుకొచ్చి హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం. అమిత్ షా ఒక కుట్రపూరితమైన ఎత్తుగడతో ముందుకు పోతున్నారు. మీరు చేసినటువంటి వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, దేశ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని లేనియెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున సిఐటియు పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు గణిపాక ఓదేలు, స్వప్న, రత్నము,రఘుపతి, ఏ.శ్యాము, రతన్ గౌడ్, జంగా రాఘవరెడ్డి,ఏ యాదగిరి,మహబూబ్, మురళి, రాజ్ కుమార్, మార్గం కిరణ్,పద్మ, పెంటయ్య,లావణ్య,మాధవి, రహీమున్నీసా బేగం, సారంగపాణి, రాజు, రజిని వీరన్న, కైలాసం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దండే విఠల్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు,పండ్ల పంపిణీ



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 22,** :బెజ్జూర్ మండల కేంద్రంలో డిసెంబర్ 22 రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్, శ్యామల రాజన్న, ఎల్కారి రమేష్, రంగు సురేష్ గౌడ్, మెరుగు రమేష్ మరి యుకాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంబోత్సవం అయిన తెరుచుకొని పల్లె దవాఖాన



**చింతల మానేపల్లి : డిసెంబర్ 22, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలం కేంద్రంలో పల్లె దావాఖాన ఆయుస్మాన్ ఆరోగ్య మందిరం ప్రారబొత్సవం అయి సంవత్సరము అయినా,సేవలు అందించకుండా తాళం వేసి ఉంటుందని చింతల మానేపల్లి మండలం కేంద్రంలోని ఎస్టీ వాడలో ఉన్న పల్లెదవాఖాన డాక్టర్ లేక మూతబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలు వెచ్చించి దవాఖాన నిర్మిస్తే ప్రజలకు ఉపయోమం లేదు. చింతల మానేపల్లి మండల ప్రజలకు ఉపయోగ పడేలా పల్లె దవాఖాను చేయాలని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే డాక్టర్ ను నియమించాలని మండలం ప్రజలు కోరుచున్నారు.

## ఆఫీసు ఎదుట 300 మంది బాధితుల ఆందోళన

**ఖమ్మం : డిసెంబర్ 22,**చిట్టీలు కట్టి రూ. కోట్లలో మోసపోయిన బాధితులు ఆందోళనకు దిగిన ఘటన ఖమ్మం జిల్లాలో జరిగింది.తమ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి వందలాది బాధితులు ఆందోళనకు దిగారు. చిట్ ఫండ్ సంస్థ ఛైర్మన్ ను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు.బాధితులు తెలిపిన ప్రకారం.. ఖమ్మం సిటీ కొత్త బస్టాండ్ ఎదురుగా శ్రీరామ్ నగర్ కాలనీలోని అక్షర చిట్ ఫండ్ సంస్థ చిట్టీల పేరిట 800 మందిపైగా బాధితుల వద్ద రూ. కోట్లలో వసూలు చేసింది. చిట్టీ కట్టిన వాయిదాలు పూర్తయినా డబ్బులు చెల్లించకుండా ఆఫీస్ చుట్టూ తిప్పించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తుండగా 150 మందికి పైగా ఖమ్మం టూ టౌన్,




ఖమ్మం రూరల్ పీఎస్ లో ఫిర్యాదు చేశారు.దీంతో రూ.1 లక్ష వరకు చిట్టీ కట్టినవారికి డబ్బులు చెల్లించేందుకు శనివారం పోలీసుల సాయంతో చిట్ ఫండ్ సంస్థ ఛైర్మన్ పేరా శ్రీనివాసరావు ఆఫీస్ కు వచ్చారు. రూ.1 లక్ష కట్టినవారికి రూ. 30 వేలు, రూ.50 వేలు కట్టినవారికి రూ. 15 వేలు ఇస్తూ సంతకాలు తీసుకుంటుండగా బాధితులు ప్రశ్నించారు. రూ. లక్షలోపు వారికి తన వద్ద ఉన్న డబ్బులు ఇప్పుడు చెల్లిస్తానని మిగతా వారికి వచ్చే గురువారం చెల్లిస్తానని ఛైర్మన్ తెలిపారు. అదేవిధంగా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు చిట్టీ కట్టినవారికి ఖమ్మం రూరల్ మండలం అరేంపుల వద్ద ఉన్న తన భూమిలో ప్లాట్లు చేసి.. చిట్టీ డబ్బులు పోను.. మిగతావి ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తానని ఛైర్మన్ చెప్తున్నాడని బాధితులు వాపోయారు.అయితే.. విలువ లేని భూమి కొనుగోలుకు చిట్టీలు కట్టినవారు ఆసక్తి చూపడం లేదు. శనివారం రాత్రి 12 గంటల వరకు రూ. లక్ష కట్టిన వారికి చెల్లించి వెళ్తానని ఛైర్మన్ చెబుతుండగా.. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 800 మంది వరకు బాధితులు మోసపోయినట్లు చెబుతున్నారు. చిట్ ఫండ్ ఛైర్మన్ డబ్బులు చెల్లిస్తున్నాడని తెలుసుకోవడంతో బాధితులు మరింతగా పెరిగారు. ఛైర్మన్ ఇచ్చే డబ్బులు తీసుకునేందుకు ఆసక్తి చూపని వారు కోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తామని వెనుదిరిగి వెళ్లిపోయారు.

## ప్రేమ వివాహం చేసుకున్నందుకు యువకుడి దారుణ హత్య



**హైదరాబాద్ :డిసెంబర్ 22,** :ఐదుగురు యువకులు కలిసి సమీర్ అనే యువకుడిపై దాడి చేసి హత్య.కత్తులతో పొడిచి అతి కిరాతకంగా హత్య.ప్రేమ వివాహం చేసుకున్నందుకు హత్య చేసినట్టు సమాచారం.హైదరాబాద్-బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## ప్రజల సొమ్మును దోచుకునేందుకే గ్రామాల విలీనం

**మున్సిపాలిటీలో గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాదన్నపేటలో భారీ ఆందోళన , రాస్తారోకో పట్టించుకోకుండా మౌనంగా ఉన్న ఎమ్మెల్యే**

**వరంగల్: డిసెంబర్ 22,** పేద ప్రజల సొమ్మును దోచ కునేందుకు గ్రామాల విలీన ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు .రాష్ట్ర అసెంబ్లీలో మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ ప్రతిపాదన తెరమీదికి వచ్చిన సందర్భంగా ,నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ రోజు న గ్రామంలో ఆందోళన , రాస్తారోకో చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ గ్రామ సీమల ను నిర్వీర్యం చేసి ,పర్యావరణాన్ని దెబ్బతీసేందుకు వ్యవసాయ రంగం , వ్యవసాయ కూలీలను మరింత రోడ్డున పడేసే విధంగా , పన్నుల భారాన్ని మోపుతూ పేదలను మరింత పేదలుగా చేసేందుకు ,ప్రభుత్వం గ్రామాల విలీన ప్రక్రియ చేపట్టిందని , ఈ ప్రక్రియను ప్రజల అభిప్రాయం మేరకు కాకుండా , కేవలం కొంతమంది అధికార పక్ష నాయకుల



స్వలాభం కోసమే చేస్తున్నారని అన్నారు .ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు దిగడం సరికాదన్నారు .


గత రెండు నెలల క్రితం ఇదే అంశం చర్చ జరుగుతున్న సమయంలో మాదన్నపేట గ్రామం నుండి అన్ని రాజకీయ పార్టీల నాయకులు , మరియు యువజన సంఘాలు యువకులంతా కలిసి గౌరవనీయులు శ్రీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు .అప్పుడు ఎమ్మెల్యే గారు స్పందిస్తూ ప్రజల అభీష్టం మేరకే విలీన ప్రక్రియ ఉంటుందని , ప్రజలు వ్యతిరేకిస్తే విలీన ప్రక్రియ జరగదని అప్పుడు హామీ ఇచ్చారన్నారు .నేడు రాష్ట్ర అసెంబ్లీలో విలీన ప్రక్రియ చర్చ జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే మౌనం వహించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు .ఇప్పటికైనా గ్రామాలను విలీనం చేయకుండా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని , లేని పక్షంలో ప్రజల నుండి వ్యతిరేకత రావడం ఖాయమన్నారు .ఈ సమస్య పైన గ్రామ ప్రజలందరికీ సమీకరించి ఐక్య ఉద్యమాలకు సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ (యు) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం , గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ , మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య ,గ్రామపార్టీ నాయకులు కేశెట్టి శ్రీనివాస్ , అల్లం నరసయ్య , గుర్రం రవి , ఆకుల రాజేందర్ ,వక్కల రాజమౌళి , కేశెట్టి పెద్ద సాంబయ్య , దానం రాజయ్య ,కందికొండ సాంబయ్య ,మొలుగూరి ఐలయ్య , కేశెట్టి సూరయ్యతదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ కళాకారుల చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులక చిత్రపటాలకు పాలాభిషేకం



**కొమరం భీమ్ :డిసెంబర్ 22,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల కమిటి పిలుపు మేరకు కాగజ్నగర్ పట్టణం లోని రాజీవగాంధీ చౌక్ లో కొమురం భీం జిల్లా నిరు ద్యోగ కళాకారుల కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం నిరుద్యోగ కళాకారులు మాట్లా డుతూ!గత కొన్ని సంవత్సరాలుగా కళాకారుల ఉద్యోగాల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతూ, అవమానాలను ఎదుర్కొంటూ బ గాంధీభవన్ లో నిరుద్యోగ కళాకారుల ఐక్యవేదిక సభలో నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు వచ్చేలా న్యాయం చేస్తానని చెప్పిన ప్రకారం నిన్న జరిగిన శాసనమండలిలో నిరుద్యోగ కళాకారుల అంశాన్ని లేవనెత్తిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర నిరుద్యోగ ఉద్యమ రథ సారధులు అనువోజు వెంకన్న,చక్రాల రఘున్న, దరువు అంజన్న,నకర కంటి కిరణ్,నెన్నెల కిషోర్ కు ప్రత్యేకంగా కొమరం భీం జిల్లా నిరుద్యోగ కళాకారు ల కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నిరుద్యోగ కళాకారుల కమిటీ జిల్లా ఇన్చార్జ్ సంధ్య,మేడి కార్తీక్,డోంగ్రి సంతోష్,గుర్రం కృష్ణ,రాంటెంకి ప్రభాకర్,దుర్గం సమ్మక్క, జోడీ వినోద్, ప్రమోద్,తదితరులు పాల్గొన్నారు.

## దూలపల్లి 36వ ఎఫ్ బి ఓ శిక్షణ,అభ్యర్థుల ట్రైనింగ్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 22,** బెజ్జూర్ మండలం రేంజ్ లోని కృష్ణపల్లి సెక్షన్ లోని ఇందిర్గం బీట్ నందు అటవీ రక్షణకై తీసుకుంటున్న చర్యలు, రాముడు భీముడు టేకు చెట్లు, గడ్డి మైదాన ప్రాంతాలను సందర్శించి విషయ సంగ్రహణ చేసినారు. ఇట్టి శిక్షణ కేంద్రానికి వచ్చేసినటువంటి అసిస్టెంట్ కోచ్ ఎం రామ్మోహన్ ఎఫ్ బి ఓ లకు అటవీ రక్షణ మరియు ముఖ్యమైన అటవీ సంపదలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.ఇట్టి శిక్షణ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రావణ్ కుమార్, ఎఫ్ బి ఓ ఇ వెంకటేశం, తదితరులు ఉన్నారు.

## ప్రజల సొమ్మును దోచుకునేందుకే గ్రామాల విలీనం

**మున్సిపాలిటీలో గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాదన్నపేటలో భారీ ఆందోళన , రాస్తారోకో పట్టించుకోకుండా మౌనంగా ఉన్న ఎమ్మెల్యే**



**వరంగల్: డిసెంబర్ 22,** పేద ప్రజల సొమ్మును దోచ కునేందుకు గ్రామాల విలీన ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు .రాష్ట్ర అసెంబ్లీలో మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ ప్రతిపాదన తెరమీదికి వచ్చిన సందర్భంగా ,నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ రోజు న గ్రామంలో ఆందోళన , రాస్తారోకో చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ గ్రామ సీమల ను నిర్వీర్యం చేసి ,పర్యావరణాన్ని దెబ్బతీసేందుకు వ్యవసాయ రంగం , వ్యవసాయ కూలీలను మరింత రోడ్డున పడేసే విధంగా , పన్నుల భారాన్ని మోపుతూ పేదలను మరింత పేదలుగా చేసేందుకు ,ప్రభుత్వం గ్రామాల విలీన ప్రక్రియ చేపట్టిందని , ఈ ప్రక్రియను ప్రజల అభిప్రాయం మేరకు కాకుండా , కేవలం కొంతమంది అధికార పక్ష నాయకుల స్వలాభం కోసమే చేస్తున్నారని అన్నారు .ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు దిగడం సరికాదన్నారు .గత రెండు నెలల క్రితం ఇదే అంశం చర్చ జరుగుతున్న సమయంలో మాదన్నపేట గ్రామం నుండి అన్ని రాజకీయ పార్టీల నాయకులు , మరియు యువజన సంఘాలు యువకులంతా కలిసి గౌరవనీయులు శ్రీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు .అప్పుడు ఎమ్మెల్యే గారు స్పందిస్తూ ప్రజల అభీష్టం మేరకే విలీన ప్రక్రియ ఉంటుందని , ప్రజలు వ్యతిరేకిస్తే విలీన ప్రక్రియ జరగదని అప్పుడు హామీ ఇచ్చారన్నారు .నేడు రాష్ట్ర అసెంబ్లీలో విలీన ప్రక్రియ చర్చ జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే మౌనం వహించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు .ఇప్పటికైనా గ్రామాలను విలీనం చేయకుండా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని , లేని పక్షంలో ప్రజల నుండి వ్యతిరేకత రావడం ఖాయమన్నారు .ఈ సమస్య పైన గ్రామ ప్రజలందరికీ సమీ కరించి ఐక్య ఉద్యమాలకు సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ (యు) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం , గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమే ష్ , మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య ,గ్రామపార్టీ నాయకులు కేశెట్టి శ్రీనివాస్ , అల్లం నర సయ్య , గుర్రం రవి , ఆకుల రాజేందర్ ,వక్కల రాజమౌళి , కేశెట్టి పెద్ద సాంబయ్య , దా నం రాజయ్య ,కందికొండ సాంబయ్య ,మొలుగూరి ఐలయ్య , కేశెట్టి సూరయ్యతదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ



**వరంగల్ :డిసెంబర్ 22,** :హనుమకొండ, భవాని నగర్ లోని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఆదివారం మహాపడి పూజను వైభవంగా నిర్వహించారు. ఉదయం 10గంటలకు బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామి చే ఇమ్మడి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వామి మహాపడి పూజను భక్తిశ్రద్ధలతో జరిపారు.స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతం మారు మోగింది. ఇనుగుర్తి మధు అయ్యప్ప కళాబృందం మరియు అయ్యప్ప మాలధారులు ఆలపించిన అయ్యప్ప పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. అయ్యప్ప పడిపూజ ముగిసిన వెంటనే, పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వాములకు మరియు భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులు పాదాభి వందనాలు చేశారు.

## వివాహాది శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరు



**చెన్నారావుపేట: 22 డిసెంబర్**

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండ లంలో ఆదివారం పలు వివాహాది శుభకార్యా లకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు. మండలంలోని పాపయ్యపేట (ధర్మతండా) గ్రామానికి చెందిన బోడ ఉదయ్ సింగ్-పావని, ఖాదర్ పేట గ్రామానికి చెందిన కుసా మధు-సృజన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పత్తి నాయక్, ఎంపీపీ అశోక్, బాల్య ఎంకన్న, యూత్ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి, బద్రు నాయక్, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుర్రంపాడు మండలం కొప్పోలు గ్రామంలో బూత్ కమిటీల ఎన్నిక కొప్పోలు గ్రామంలో బీజేపీ సర్పంచ్ గా గెలవడం ఖాయం



**గుర్రంపోడు : డిసెంబర్:22 :**గుర్రంపోడు మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కొప్పల్ గ్రామంలో బూత్ నెం 46, 47 బూత్ లలో అధ్యక్షుడు కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర సభ్యత్వ సహప్రముఖ్ గోలి మసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, కొప్పోలు గ్రామంలో వచ్చే స్థానిక సంస్థల్లో బిజెపి జెండాని ఎగరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ నియామక పత్రాలను బిజెపి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య , మరియు మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముసుకు పృద్వి, అందజేశారు.ఈకార్యక్రమ లో బీజేపీ సీనియర్ నాయకులు తేలకుంట్ల రవి, యువ మోర్చా మండల అధ్యక్షుడు తూటిపల్లి రామకృష్ణ , వెంకటేష్, నాగరాజు, శివశంకరాచారి, రాం బాబు తదితరులు పాల్గొన్నారు. బూత్ అధ్యక్షులు గా ఎన్నికైన వారు 46 వ బూత్ అధ్య క్షులు గా భైరబోయిన గణేష్ 47 వ బూత్ అధ్యక్షులు సింగం నరేష్ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్య్ర కమంలో గ్రామంలోని బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు..

# చైనాను భారత్ ఎలా అధిగమిస్తుంది?

## నారాయణమూర్తి చెప్పిన సూత్రం ఏంటి?

చైనా ఇప్పుడు అమెరికాలాగే ప్రపంచ అగ్రరాజ్యంగా మారింది. ప్రపంచంలోని ప్రముఖ పవర్‌హౌస్‌లలో ఒకటి. భారత్ ఇప్పుడు పోటీలో పాల్గొనేందుకు ఉవ్విళ్లూరుతోంది. చైనా జీడీపీ భారత్ కంటే రెండున్నర రెట్లు ఎక్కువ. సైన్స్, టెక్నాలజీ, పరిశోధన ముందంజలో ఉన్నాయి. అమెరికా కూడా చైనాను గట్టి పోటీదారుగా చూస్తోంది. భారత్ చైనాను అధిగమించగలదా అన్నది ప్రశ్న. ఇన్ఫోసిస్ చైర్మన్ ఎన్ఆర్ నారాయణమూర్తి అభిప్రాయం ప్రకారం.. చైనా ఆర్థిక వ్యవస్థను అధిగమించే సత్తా భారత్‌కు ఉంది. ఎకనామిక్ టైమ్స్ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, పారిశ్రామిక రంగంలో చైనాను అధిగమించడానికి వీలు కల్పించే కొన్ని అంశాలను ఆయన వెల్లడించారు. చైనాను భారత్ ఏ ఫార్ములా ద్వారా ఓడించగలదా? పారిశ్రామిక రంగంలో భారత్ చైనాను ఓడించగలదని పేర్కొంటూ, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఈ కింది అంశాలను పేర్కొన్నాడు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వ్యాపార వాతావరణం కల్పించాలి. ప్రజలకు ఆదాయం పెరగాలి. ప్రతి సంవత్సరం లక్షలాది ఉద్యోగాలు సృష్టించాలి. మానవ వనరుల ఉత్పాదకతను పెంచడానికి జెనరిక్ తగినంతగా ఉపయోగించబడాలి 'పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికవేత్తలకు అవాంతరాలు లేని వాతావరణాన్ని అందించాలి. వారి వృద్ధిని సులభతరం చేయడానికి, వేగవంతం చేయడానికి విధానాలను రూపొందించాలి. ఇది సాధ్యమైతే చైనాతో సరిపెట్టుకోవడమే కాకుండా అధిగమించగలం అని ఎన్.ఆర్. నారాయణమూర్తి. చైనా గత నాలుగు నుండి ఐదు దశాబ్దాలుగా సరళీకరణ, ప్రపంచీకరణ విధానాన్ని అమలు చేసింది. నిరంతరం అధిక స్థాయి ఆర్థిక వృద్ధిని సాధించింది. ఫలితంగా ఇది యునైటెడ్ స్టేట్స్ తర్వాత అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. భారతదేశం 1990లలో



ప్రపంచీకరణకు తెరతీసింది. స్వేచ్ఛా మార్కెట్ విధానాన్ని అవలంబించింది. అప్పటి నుంచి బాగా పెరిగింది. అయితే పోటీలో భారత్ కంటే చైనా చాలా ముందుంది. చైనా అన్ని రంగాల్లో అద్వితీయ విజయాలు సాధించింది. రాబోయే సంవత్సరాల్లో చైనా ఆర్థిక వృద్ధి మందగించగా, భారతదేశం వృద్ధి చెందుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ఈ దశాబ్దం చివరి నాటికి, భారతదేశ వార్షిక జీడీపీ వృద్ధి శాతం 9కి చేరుకోవచ్చు. చైనా వృద్ధి రేటు 3.5 శాతానికి పడిపోవచ్చు. రానున్న సంవత్సరాల్లో ఇదే జోరు కొనసాగితే చైనాను భారత్ అధిగమించగలదు.

# నిస్సాన్ కార్ల ప్రియులకు శుభవార్త.. మెగ్నెట్ జిజా నయా వెర్షన్ రిలీజ్

భారతదేశంలో కార్లను వినియోగించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు సరికొత్త కార్లను ఎప్పటికప్పుడు రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ గత సంవత్సరం విడుదల చేసిన మెగ్నెట్ జిజా ఎడిషన్ విజయవంతమైన తర్వాత ప్రస్తుతం జిజా సీవీటీ వేరియంట్‌ను లాంచ్ చేసింది. ఈ ఎస్‌యూవీ లాంచ్ చేస్తూ కంపెనీ మాగ్నైట్ గెజా ఎడిషన్ 'జపనీస్ థియేటర్, దాని వ్యక్తీకరణ మ్యూజికల్ థీమ్స్' నుండి ప్రేరణ పొందిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో మెగ్నైజీ జిజా సీవీటీ గురించి వివరాలను తెలుసుకుందాం. మెగ్నైట్ జిజా ఎడిషన్‌కు సంబంధించిన ఒక సంవత్సరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కంపెనీ మెగ్నైట్ జిజా సీవీటీ ఎడిషన్‌ను రూ. 8.94 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభించింది ఈ వేరియంట్ సాధారణంగా మాగ్నైట్ మ్యూజిక్ ఎడిషన్‌గా పేర్కొంటున్నారు. అలాగే ఈ కంపెనీ ఈ




ఎస్‌యూవీ పెద్ద ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్‌తో పాటు ప్రీమియం సౌండ్ సిస్టమ్‌తో కూడిన మ్యూజిక్ ప్యాకేజీతో అమర్చింది. ఈ లాంచ్ గురించి నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ వత్స మాట్లాడుతూ గత సంవత్సరం జిజా స్పెషల్ ఎడిషన్‌కు సంబంధించిన అద్భుతమైన విజయాన్ని అనుసరించి మాగ్నైట్‌కు సంబంధించిన సరికొత్త వేరియంట్‌ను పరిచయం చేస్తున్నందుకు సంతోషిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీమియం ఫీచర్లను అందించడానికి మార్కెట్లోని కస్టమర్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ కారును లాంచ్ చేశామని వివరించారు. మెగ్నైట్ జీజా సీవీటీ 1.0 ఎల్ టర్బో పెట్రోల్ ఇంజన్ ఎంపికతో మాత్రమే అందిస్తున్నారు. ఇది 98.63 బీహెచ్‌పీ, 160 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ కారులో గెజా బ్యాడ్జింగ్, లేత గోధుమరంగు సీటు అప్హోల్స్టరీ, యాంబియంట్ లైటింగ్, జేబీఎల్ సౌండ్ సిస్టమ్, మార్గదర్శకాలతో వెనుక కెమెరా, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, 9 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్‌తో వస్తుంది. మెగ్నైట్ జీజా సీవీటీ స్పెషల్ ఎడిషన్ అనేది మార్కెట్లో ఏ ఇతర ఉత్పత్తి ఆఫర్ చేయని ఫీచర్లతో ఇంత పోటీ ధరలో లభించే ఏకైక సీవీటీ టర్బోగా నిలుస్తుంది.

# సమయం దగ్గర పడుతోంది మిత్రమా..! గడువు సమీపిస్తోంది

ఆధార్ కార్డ్‌లో ఉచిత అప్‌డేట్ చేయడానికి గడువు దగ్గర పడుతోంది. యూఐడీఏఐ ఆధార్ కార్డ్‌లో ఉచిత అప్‌డేట్ తేదీని 14 మార్చి నుండి 14 జూన్ 2024 వరకు పొడిగించింది. పోర్టల్‌లో ఉచిత అప్‌డేషన్ సర్వీస్ అందుబాటులో ఉంటుంది. ప్రజలు తమ ఆధార్ పత్రాలను అప్‌డేట్ చేయాలని కోరుతోంది. ఆన్‌లైన్ అప్‌డేట్‌లో మాత్రమే ఉచిత ఆధార్ అప్‌డేట్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. మీరు ఆధార్ కేంద్రానికి వెళ్లి ఆధార్‌ను అప్‌డేట్ చేయడానికి ఛార్జీలు చెల్లించాలి. ఆధార్ అవసరం ఎక్కడ ఉంది? బ్యాంకు ఖాతా తెరవడం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం, సిమ్ కార్డు కొనడం, ఇల్లు కొనడం వంటి డబ్బు సంబంధిత కార్యకలాపాలన్నింటికీ ఆధార్ తప్పనిసరి అయింది. అటువంటి పరిస్థితిలో, ఆధార్ కార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయకపోతే చాలా పనులు నిలిచిపోవచ్చు. చాలా సార్లు ప్రజలు తప్పుడు సమాచారాన్ని ఉపయోగించుకోలేరు. మీరు ఈ సమాచారాన్ని ఆధార్‌లో అప్‌డేట్ చేయవచ్చు మీరు ఆధార్ కేంద్రాన్ని సందర్శించడం ద్వారా లేదా స్వయంగా ఆధార్‌ను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డును అప్‌డేట్ చేయడానికి, కస్టమర్‌లు వారి జనాభా డేటా, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి అవసరమైన సమాచారాన్ని అందించాలి. ఆధార్‌లోని అనేక జనాభా డేటాను స్వయంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. కానీ అలాంటివి చాలా ఉన్నాయి. దీని కోసం మీరు ఆధార్ కేంద్రానికి మాత్రమే వెళ్లాలి. ఉదాహరణకు, ఐరిస్ లేదా బయోమెట్రిక్ డేటాను అప్‌డేట్ చేయడానికి, ఎవరైనా ఆధార్ కేంద్రానికి వెళ్లాలి. ఇలా ఉచితంగా ఆన్‌లైన్‌లో ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోండి. దీని కోసం మీరు అధికారిక వెబ్‌సైట్‌పై క్లిక్ చేయండి. తర్వాత మీరు ఆధార్ అప్‌డేట్ ఎంపికను ఎంచుకోవాలి. ఉదాహరణకు, చిరునామాను అప్‌డేట్‌కు




చిరునామా ఎంపికను ఎంచుకోవాలి. తర్వాత, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా ఇక్కడ నమోదు చేయాలి. తర్వాత డాక్యుమెంట్స్ అప్‌డేట్ ఎంపికను ఎంచుకోవాలి. తర్వాత మీరు ఆధార్‌కు సంబంధించిన వివరాలను చూస్తారు. అన్ని వివరాలను ధృవీకరించండి. చిరునామాను అప్‌డేట్ చేయడానికి అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయండి. దీని తర్వాత ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను అంగీకరించండి. దీని తర్వాత మీరు అప్‌డేట్ రిక్వెస్ట్ నంబం నంబర్ 14ని పొందుతారు. దీని ద్వారా మీరు ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను ట్రాక్ చేయవచ్చు.


# తక్కువ ధరకే అమ్మేశాను.. ఆ రోజులు గుర్తు చేసిన ఎయిర్‌సెల్ వ్యవస్థపకుడు




దశాబ్దం క్రితం భారత్‌లో వ్యాపారం చేయడం కష్టంగా ఉండేది. ఇప్పుడు పరిస్థితి వేరు. ఈ రోజు మీ వ్యాపారంపై ఎవరూ ఒత్తిడి చేయరు. అయితే ఎయిర్‌సెల్ వ్యవస్థాపకుడు చిన్నకన్నన్ శివశంకరన్ యూపీఏ హయాంలోని రోజులను గుర్తు చేసుకుంటూ.. ఆ రోజులు వేరేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఎయిర్‌సెల్ కంపెనీని (ఎయిర్‌సెల్) అతి తక్కువ డబ్బుకు బలవంతంగా అమ్మేశారని వాపోయాడు. ఎయిర్‌సెల్ భారతదేశంలోని ప్రముఖ టెలికమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్‌లలో ఒకటి. ఎయిర్‌సెల్ 2006లో మాక్సిస్ బెర్హాద్‌కు విక్రయించబడింది. ఎయిర్‌సెల్ వ్యవస్థాపకుడు సి శివశంకరన్ కంపెనీని చిన్న మొత్తానికి విక్రయించడాన్ని అప్పటి రాజకీయ నాయకులు తప్పుబట్టారు. 2006లో సింహళ తమిళ, మలేషియా పౌరుడు ఆనంద్ కృష్ణన్‌కు చెందిన మ్యాక్సిస్ బెర్హాద్ కంపెనీ ఎయిర్‌సెల్ వాటాను కొనుగోలు చేసింది. 74 శాతం వాటా కొనుగోలు చేశారు. ఈ డీల్ లో శివశంకరన్ కు రూ.3,400 కోట్లు మాత్రమే దక్కాయి. కంపెనీని తక్కువ ధరకు విక్రయించేందుకు రాజకీయ నాయకులు కుట్ర పన్నారు. నేను కంపెనీని ఏటీ అండ్ టీకి అమ్మి ఉంటే నాకు ఎనిమిది బిలియన్ డాలర్లు వచ్చేవని చిన్నకన్నన్ శివశంకర్ ఆరోపిస్తున్నారు. అప్పట్లో డాలర్ విలువ రూ.43గా ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఆ డీల్ ద్వారా కనీసం రూ.35 వేల నుంచి రూ. కేవలం రూ.3,400లకే కంపెనీని విక్రయించడంపై విచారం వ్యక్తం చేశారు. అంటే శాతం. 10 ధరకు కంపెనీని విక్రయించాల్సి ఉంది. అప్పట్లో యూపీఏ ప్రభుత్వ హయాంలో వృద్ధి చెందింది. ఈనాటి పరిస్థితి లేదు.. 'నేటి భారతదేశం అప్పటిలా లేదు. ఈ రోజు మిమ్మల్ని ఎవరూ ఒత్తిడి చేయరు. వ్యవస్థాపకులుగా మారిన వారు కంపెనీని ఫలానా వ్యక్తికి విక్రయించాలని ఒత్తిడి తెచ్చారు' అని శివశంకరన్ చెప్పారు. ఈ రోజు ఎవరి ఒత్తిడి లేకుండా వ్యాపారాన్ని నిర్మించగలరు. నేడు సరళీకృత భారతదేశం. బలవంతంగా కంపెనీని అమ్మేశానన్న బాధ అతనికి లేదు. అయితే, ఎనిమిది బిలియన్ డాలర్లు ఆఫర్ చేసిన వారికి కంపెనీని విక్రయించేందుకు అనుమతించాలనేది నా ఫిర్యాదు అని చిన్నకన్నన్ శివశంకరన్ చెప్పారు. ఎయిర్‌సెల్‌ను అతి తక్కువ ధరకు కొనుగోలు చేసిన మ్యాక్సిస్ కంపెనీ యజమాని ఆనంద్ కృష్ణన్ దానిని బాగా నడిపించడంలో విఫలమయ్యాడు. అతను 45 బిలియన్ డాలర్లను కోల్పోయాడు. 2018లో ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ కంపెనీ మూతపడింది.

# కస్టమర్లకు గుడ్‌న్యూస్..

## జియో నుంచి చౌకైన ఇంటర్నెట్ ప్లాన్




భారతదేశపు అతిపెద్ద టెలికాం కంపెనీ జియో తన కస్టమర్లను ఆకర్షించడానికి ప్రతిరోజూ కొత్త రీఛార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతూనే ఉంది. అదే సమయంలో జియో ఇటీవల కొత్త రీఛార్జ్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఇది చాలా ప్రజాదరణ పొందింది. అదే సమయంలో ప్రతి టెలికాం సెక్టార్‌లో రీఛార్జ్ ధరలు పెరుగుతున్నాయి. మీరు ఇప్పుడు ఐపీఎల్‌ని ఆస్వాదించాలనుకుంటే, మీకు ఇంటర్నెట్ చాలా అవసరం. మీరు ఆన్‌లైన్ మ్యాచ్‌లు, ఓటీటీ కంటెంట్‌ను చూడాలనుకుంటేక జియో ఈ కొత్త ప్లాన్ చాలా శక్తివంతమైనది. దీని కోసం మీకు రూ. 399 ఖర్చవుతుంది. అపరిమిత డేటాతో పాటు అదనపు డేటాను అందిస్తుంది. జియో నుండి ఈ ప్లాన్ చాలా చౌకగా ఉంటుంది. ఇది మీకు హెచ్‌డీ నాణ్యతతో విపరీతమైన డేటా కంటెంట్‌ను అందిస్తూ డేటాను చూడటానికి మీకు చాలా ఫీచర్లను అందిస్తుంది. దీనితో పాటు, మీరు జియో రూ.399 ప్లాన్‌లో 3% ఇంటర్నెట్ డేటా, 6% ఇంటర్నెట్ డేటాను అదనంగా పొందుతారు. దీనితో మీరు మీ మొత్తం 28 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది మరియు ప్రతి నెట్‌వర్క్ ప్రాంతంలో కాల్ చేయడానికి అనుమతిస్తుంది, అలాగే వినియోగదారులకు అపరిమిత 5% మద్దతును అందించే 100 ప్యాక్‌లు కూడా ఉన్నాయి. జియో రూ. 399 రీఛార్జ్ ప్లాన్‌ను కొనుగోలు చేయడం ద్వారా మీరు జియో టీవీ, జియో, లు, టిక్కెట్ షోలు, క్రికెట్, జియో క్లౌడ్ సేవను కూడా ఆస్వాదించవచ్చు. మీరు తక్కువ అంతర్గత నిల్వ ఉన్న స్మార్ట్‌ఫోన్‌లలో కూడా దీన్ని ఆస్వాదించవచ్చు. మీరు ఈ ప్లాన్‌ని కొనుగోలు చేయాలనుకుంటే, మీరు యాప్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా కొనుగోలు చేయవచ్చు.

# వ్యాపారం

## హమ్మయ్య..! భారీగా దిగొచ్చిన బంగారం ధరలు.. ఏకంగా రూ. 2250 తగ్గి..



అమెరికాలో ఎన్నికలు పూర్తయ్యే వరకువడ్డీరేట్లు తగ్గకపోవచ్చు అన్న అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో అంతర్జాతీయంగా బంగారం-వెండిలోకి పెట్టుబడులు తగ్గాయి. గరిష్ఠాన్ని తాకిన ధరలు, అంతే వేగంగా దిగి వస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు .. అంటే 31.10 గ్రాముల మేలిమి బంగారం ధర గురువారం 2340 డాలర్ల పలికింది. ఈ ధర గత సోమవారం 2423 డాలర్లుగా ఉండటం గమనార్హం. ఇటీవల కాలంలో గరిష్ఠంగా 2449 డాలర్లకు కూడా చేరింది. అంతర్జాతీయంగా ధరలు దిగి వస్తున్నందున, మన దేశం మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు పతనమవుతున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో చూస్తే 10 గ్రాముల మేలిమి బంగారం ధర గురువారం రాత్రి 11 గంటల సమయానికి 74,400 రూపాయలు పలికింది. గత సోమవారం ఈ ధర 76,750 రూపాయలుగా ఉంది. అంటే 2250 రూపాయలు తగ్గింది. ఇటీవల గరిష్ఠ ధర 77,150 రూపాయలుగా ఉంది. అదే విధంగా వెండి కిలో ధర 92,000 రూపాయల స్థాయికి దిగి వచ్చింది. సోమవారం ఈ ధర 96,000రూపాయల స్థాయిలో ఉంది. అంటే 4,000 రూపాయలు తగ్గింది. ఈక్విటీ మార్కెట్లలోకి మదుపర్ల నిధులు ఇలానే కొనసాగితే, బంగారం10గ్రాముల ధర రూ.73,000 స్థాయికి, వెండికిలో రూ.86,000 స్థాయికి దిగి రావచ్చని బులియన్ వర్గాలు చెబుతున్నాయి.

## నష్టంలేని వ్యాపారం.. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఫుల్ డిమాండ్



వ్యాపారం చేయాలనుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ఉద్యోగం చేసే వారు కూడా వ్యాపారం చేయాలని ఆశపడుతున్నారు. అయితే చాలా మంది లాభాలు రావని, పెట్టుబడి పెట్టడానికి వెనుకడుగు వేస్తూ వ్యాపారాల జోలికి వెళ్లకుండా ఉంటారు. అయితే తక్కువ పెట్టుబడితో లాభాలు పొందే బిజినెస్ ఐడియాలు ఎన్నో ఉన్నాయి. అలాంటి ఓ బెస్ట్ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం మినరల్ వాటర్ తాగుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ఒకప్పుడు కేవలం పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మాత్రమే మినరల్ వాటర్ తాగే వారు. కానీ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కూడా డ్రింకింగ్ వాటర్ తాగుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో వాటర్ ప్లాంట్ బిజినెస్‌కు ఫుల్ డిమాండ్ పెరుగుతోంది. ఇంతకీ వాటర్ ప్లాంట్ వ్యాపారాన్ని ఎలా ప్రారంభించాలి. ఇంత ఖర్చవుతుంది.? లాభాలు ఎలా ఉంటాయి.? ఇప్పుడు తెలుసుకుందాం. ఇందుకోసం ముందుగా వాటర్ ప్యూరిఫికేషన్‌కు సంబంధించిన మిషన్స్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రారంభంలో మ్యాన్యువల్ మిషన్స్ కొనుగోలు చేసుకోవచ్చు. ఆ తర్వాత వ్యాపారం పెరుగుతోన్న విధంగా ఆటోమెటిక్ మిషన్స్ కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడానికి ఒక షెటర్, బోర్ ఉండాలి.అలాగే వాటర్ హోమ్ డెలివరీ చేయడానికి ఒక ఆటో, డెలివరీ బాయ్స్‌ను నియమించుకోవాలి. ప్యూరిఫికేషన్ మిషన్‌తో పాటు వాటర్‌ను స్టోర్ చేసే ట్యాంకులను కూడా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అలాగే వాటర్ క్యాన్స్‌ను కొనుగోలు చేయాలి. ఇక లాభాల విషయానికొస్తే ఉదాహరణకు మీరు రోజుకు 200 క్యాన్స్ విక్రయిం చారనుకుందాం. ఒక్కో క్యాన్‌కు సుమారు రూ. 6 లాభం వస్తుంది. విద్యుత్ ఛార్జీలు, రూమ్ రెంట్ అన్ని కలుపుకున్నా. ఈ లెక్కన రోజుకు రూ. 1200 వరకు ఆర్జించవచ్చు. దీంతో నెలకు రూ. 36,000 వరకు సంపాదించవచ్చు.

## ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఎలా ఫైల్ చేయాలో తెలుసా?

2023-24 ఆర్థిక సంవత్సరం, 2024-25 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఆదాయపు పన్ను రిటర్న్ ఫైల్ చేయడానికి సమయం 31 జూలై 2024 వరకు ఉంది. పన్ను చెల్లింపుదారులు ఐటీఆర్ ఫైల్ చేయడానికి 2నెలల సమయం ఉంది. చాలా మంది ఉపాధి పన్ను చెల్లింపుదారులు ఐటీఆర్ ఫైల్ చేయడానికి ఫారం 16 కోసం ఎదురు చూస్తున్నారు. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు ఫారం 16 ఇవ్వడం కూడా ప్రారంభించాయి. మరి ఐటీఆర్ ఎలా ఫైల్ చేయవచ్చో చూద్దాం. మీరు మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఆన్‌లైన్‌లో కూడా సమర్పించాలనుకుంటే, మీరు దానిని కొన్ని నిమిషాల్లో ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. ఐటీఆర్‌ని ఆన్‌లైన్‌లో ఫైల్ చేసే దశల వారీ పద్ధతి గురించి తెలుసుకుందాం. ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఎలా దాఖలు చేయాలి? ఆన్‌లైన్‌లో ఐటీఆర్ ఫైల్ చేయడానికి, ముందుగా మీరు ఆదాయపు పన్ను అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లాలి. మీరు ఆదాయపు పన్ను వెబ్‌సైట్ కి వెళ్లాలి. ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్ తెరిచి, మీపాన్ నంబర్, పాస్‌వర్డ్‌ను నమోదు చేయడం ద్వారా లాగిన్ చేయండి. దీని తర్వాత మీరు ఫైల్ ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్‌పై క్లిక్ చేయాలి. తదుపరి దశలో మీరు అసెస్‌మెంట్ సంవత్సరాన్ని ఎంచుకోవాలి. మీరు 2023-24ఆర్థిక సంవత్సరానికి ఫైల్ చేస్తున్నట్లయితే, మీరు అసెస్‌మెంట్ ఇయర్ 2024-25నిఎంచుకోవాలి. దీని తర్వాత మీరు ఎవరో చెప్పాలి. అంటే, వ్యక్తిగత, ఇతర ఎంపికలు అందుబాటులో ఉంటాయి. మీరు మీ ఐటీఆర్ కోసం 'వ్యక్తిగత'పై క్లిక్ చేయవచ్చు. దీని తర్వాత ఐటీఆర్ రకాన్ని ఎంచుకోవాలి. భారతదేశంలో 7 రకాల ఐటీఆర్‌లు ఉన్నాయి. తదుపరి దశలో మీరు కోసం రకం, కారణాన్ని ఎంచుకోవాలి. ఇక్కడ మీరు ప్రాథమిక మినహాయింపు కంటే ఎక్కువ పన్ను విధించదగిన ఆదాయం వంటి ఎంపికలను ఎంచుకోవలసి ఉంటుంది. నిర్దిష్ట ప్రమాణాలు నెరవేర్చబడాలి. ఇక్కడ మీరు కింద ఇచ్చిన చెక్‌బాక్స్‌పై క్లిక్ చేయాలి.ప్రీ-ఫీల్డ్ సమాచారాన్ని అప్‌డేట్ చేయాలి. ఇక్కడ మీరు పాన్, ఆధార్, పేరు, పుట్టిన తేదీ, సంప్రదింపు సమాచారం, బ్యాంక్ వివరాలను ధృవీకరించాలి. ఇక్కడ మీరు ఆదాయం, పన్ను, మినహాయింపు వివరాలను ఇవ్వాలి. దీని తర్వాత మీరు మీ రిటర్న్‌ను ఫైల్ చేయడానికి ధృవీకరించాలి. వివరాలు ఇచ్చిన తర్వాత పన్ను మిగిలి ఉంటే చెల్లించాల్సి ఉంటుంది.



# చందన





## డయాబెటిస్ ఉన్న వాళ్లు ఏ పండ్లు తినాలి?

### మధుమేహ నియంత్రణకు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

ఏ వ్యాధి అయినా వచ్చాక నియంత్రించడం కంటే.. రాకుండా నివారించడమే మంచి మార్గమని అంటున్నారు వైద్యులు. కరోనా నేర్పిన పాఠం వల్ల వైరస్‌ల విషయాల్లో జాగ్రత్త పడినా.. బీపీ, డయాబెటిస్ వంటి విషయాల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడంతో అవి ప్రతి ఒక్కరిలోనూ చేరుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్ తింటే డయాబెటిస్ వస్తుందా ? ప్రధానంగా డయాబెటిస్ ఉన్న వారు పాటించాల్సిన నియమాల గురించి తెలుసుకుందాం. మధుమేహం లేదా చక్కెర వ్యాధిని వైద్య పరిభాషలో డయాబెటిస్ వెల్లిటస్ అని వ్యవహరిస్తారు. మధుమేహం అంటే మనిషి రక్తంలో చక్కెరస్థాయి ఎక్కువగా అనియంత్రిత స్థితిలో ఉండడం. ఇది వ్యాధి కాదు. శరీరంలో ఇన్సులిన్ తగ్గడం వల్ల ఏర్పడే అసమానత. సాధారణంగా ఒక లీటరు రక్తంలో గ్లూకోజ్ 100 మిల్లీ గ్రాములు ఉండాలి. దానికంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉన్నట్లు భావించాలి. సాధారణంగా పరిగడపున రక్త, మూత్ర పరీక్షలు చేసి గ్లూకోజ్ స్థాయి తెలుసుకుంటారు. మధుమేహంలో ప్రధానంగా మూడు రకాలు ఉంటాయి. టైప్-1, టైప్-2, జెస్టేషనల్. టైప్-1 మధుమేహం.. క్లోమ గ్రంథిలో బీటాకణాలు నశించి ఇన్సులిన్ స్రవించకపోవడం వల్ల ఈ రకం మధుమేహం వస్తుంది. సాధారణంగా జన్యు కారణాల వల్ల టైప్ 1 మధుమేహం వస్తుంది. ఆకలి విపరీతంగా వేయడం, ఉన్నట్టుండి బరువు తగ్గిపోవడం, బలహీనత, చిరాకు, వాంతులు, వికారం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. టైప్-2 మధుమేహం.. శరీరం సరైన స్థితిలో ఇన్సులిన్‌ను వినియోగించుకోలేనప్పుడు టైప్-2 మధుమేహం వస్తుంది. ఈ రకం మధుమేహం వయసు పైబడడం, ఊబకాయం, శారీరక శ్రమలేని జీవన విధానం మొదలైన వాటి వల్ల వస్తుంది. చూపు తగ్గిపోవడం, కాళ్ల తిమ్మిర్లు, మొద్దుబారినట్లు అనిపించడం, కాళ్ల మీద గాయం అయినప్పుడు త్వరగా మానకపోవడం, చర్మం మీద దురదలు అనిపించడం వంటి లక్షణాలు ఉంటాయి. జెస్టేషనల్ మధుమేహం..హార్మోన్లలో సంభవించే తేడాల వల్ల గర్భధారణ సమయంలో కొంతమందిలో వస్తుంది. ప్రసవానంతరం తగ్గిపోతుంది. అయితే ఇలా గర్భధారణ సమయంలో మధుమేహం వచ్చిన వారిలో సగానికి సగం మందిలో తరువాత వయస్సులో టైప్-2 మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వారు ఆహార, వ్యాయామాల విషయంలో శ్రద్ధ వహించాలి. మధుమేహం లక్షణాలు.. తరచుగా మూత్ర విసర్జన..: శరీంలో చక్కెర మోతాదు పెరిగిపోయినప్పుడు శరీరం కిడ్నీల ద్వారా దానిని బయటకు పంపే ప్రయత్నం చేస్తుంది. దాని వల్ల తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. చర్మం పొడిబారిపోయి దురదలు పెట్టడం..: ఎక్కువసార్లు మూత్ర విసర్జన చేయాల్సి రావడంతో శరీరం ఎండిపోయి, చర్మం పొడిబారిపోతుంది. స్నిగ్ధత కోల్పోవడం వల్ల దురదలు వస్తాయి. రక్తంలో చక్కెర నిల్వలు ఎక్కువగా ఉండడం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. బ్యాక్టీరియా వంటి సూక్ష్మక్రిములు పెరిగి అంటువ్యాధులకు ఆస్కారం ఏర్పడుతుంది. మధుమేహ నియంత్రణకు సూత్రాలు.. బరువును అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయులు అయిన మధుమేహ వ్యాధిగ్రస్తులు బరువును ఎప్పటికప్పుడు చూసుకోవాలి. కఠినమైన ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామం, ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలి. చురుకుగా ఉంటూ రోజూ అరగంట వ్యాయామం చేస్తే ప్రమాదాలను నియంత్రించుకోవచ్చు. మానసిక ఆందోళనను, ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఫాస్ట్ ఫుడ్ పూర్తిగా నియంత్రించాలి. తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు.. మధుమేహులు కాకరకాయలు, నేరేడుపండు, మెంతులు, దంపుడు బియ్యం, ముడి బియ్యం, ఆకుకూరలు, క్యారెట్ వంటి ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. మామిడి పండు, ద్రాక్ష, సీతాఫలం, సపోటా, అరటిపండు, కిస్మిస్, ఖర్జూరం, ఆలుగడ్డ, పాలిష్ చేసిన బియ్యం వంటి పదార్థాలు తీసుకోవద్దు. పాస్ట్ ఫుడ్ కల్చర్ వల్ల పిల్లలనూ మధుమేహం వెంటాడుతోంది.



# అమ్మ చెప్పిన మాటే.. ఇప్పుడీ స్థాయికి!



ప్రీతిక మెహతాను వరల్డ్ ఎకనామిక్ ఫోరం 'గ్లోబల్ షార్పర్'గా గుర్తించింది. చండీగఢ్‌కు చెందిన ప్రీతిక బహుముఖ ప్రజ్ఞాశాలి. గణిత మేధావి, డేటా సైంటిస్ట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌పర్ట్‌గా పేరు తెచ్చుకున్న ప్రీతిక 'బటర్‌నట్ ఏఐ'తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా రాణిస్తోంది. మరోవైపు మోటివేషనల్ స్పీకర్‌గా ఎంతోమందికి ధైర్యాన్ని ఇస్తోంది. మార్గనిర్దేశం చేస్తోంది. లెక్కలు అంటే చాలామంది పిల్లలకు భయం. అయితే చిన్నప్పటి నుంచి ప్రీతికకు లెక్కలు అంటే చెప్పలేనంత ఇష్టం. బొమ్మలు వేయడం అంటే కూడా ఇష్టం. పద్నాలుగు సంవత్సరాల వయసులో కోడింగ్ నేర్చుకోవడం మొదలుపెట్టింది. ఒక ప్రొడక్ట్ స్టార్టప్‌లో తొలి ఉద్యోగం చేస్తున్నప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఆసక్తి పెరిగింది. దాంతో ఉద్యోగాన్ని వదులుకొని న్యూయార్క్‌లోని స్టేట్ యూనివర్శిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మాస్టర్స్ చేసింది. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు ఖర్చుల కోసం ఒక రెస్టారెంట్‌లో పనిచేసేది. గ్రాడ్యుయేషన్ సెర్మనీకి ప్రీతిక తల్లి అమెరికాకు వచ్చింది. తల్లిని తన ప్రొఫెసర్‌కు పరిచయం చేసింది. 'మీ అమ్మాయి బ్రైట్ స్టూడెంట్. క్లాస్‌రూమ్‌లో లోతైన ప్రశ్నలు అడిగేది. మీ కూతురికి మంచి భవిష్యత్ ఉంది' అంటూ ఆ ప్రొఫెసర్ ప్రీతికపై ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రొఫెసర్ మాటలు విన్న తరువాత ప్రీతికకు తన మీద ఉన్న నమ్మకం రెట్టింపు అయింది. 'యస్. నేను సాధించగలను' అనుకుంది. బోస్టన్‌లోని 'బాంక్ ఆఫ్ అమెరికా'లో పనిచేసే అవకాశం ప్రీతికకు వచ్చింది. అయితే సొంతంగా ఏదైనా సాధించాలనే లక్ష్యంతో అధిక వేతనంతో కూడిన ఉద్యోగానికి రాజీనామా చేసింది. ప్రీతిక నిర్ణయం కుటుంబ సభ్యులతో సహా చాలామందికి నచ్చలేదు. 'బ్యాంక్ ఆఫ్ అమెరికాలో ఉద్యోగ జీవితం బాగున్నప్పటికీ నాలో ఉన్న అన్ని టాలెంట్స్‌ను ఉపయోగించుకునే అవకాశం దొరకలేదు' అంటూ గతాన్ని గుర్తు చేసుకుంటుంది ప్రీతిక. అమెరికా నుంచి వచ్చిన తరువాత పిల్లలకు కోడింగ్ నేర్పించడానికి 'కిడ్డీకోడర్స్'ను స్టార్ట్ చేసి పన్నెండు దేశాలకు వెళ్లింది. ఆ తరువాత సాక్‌సోహో.కామ్‌తో మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.'మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలో మంచి అవకాశాలు ఉన్నాయని రిసెర్చ్ ద్వారా తెలుసుకున్నాను. ఈ స్పేస్‌లో గ్లోబల్ స్టార్టప్ నిర్మించవచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సాక్‌సోహో మొదలు పెట్టాను' అంటుంది ప్రీతిక.తనకు పట్టు ఉన్న డేటా, ఏఐ సబ్జెక్ట్‌లతో కస్టమర్‌ల వ్యక్తిగత అనుభవాలతో కంపెనీని బిల్డ్ చేసింది. యూఎస్‌లో చదువుకునే రోజుల్లోపార్ట్‌టైమ్ ఉద్యోగిగా ఒక ఇటాలియన్ రెస్టారెంట్‌లో పనిచేసింది. అది కస్టమర్%-%ఫేసింగ్ జాబ్ కావడం వల్ల ఎన్నో విషయాలపై అవగాహన వచ్చింది. ఆ జ్ఞానం 'సాక్‌సోహో'కు ఉపయోగపడింది. డైరెక్ట్%-%టు%-%కన్స్యూమర్ ఫ్యాషన్ బ్రాండ్ 'సాక్‌సోహో' తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా విజయకేతనం ఎగరేసింది ప్రీతిక. 'మనపై మనకు ఉన్న నమ్మకమే శక్తి. దానితో ఎన్ని విజయాలైనా సాధించవచ్చు' అంటుంది ప్రీతిక మెహతా. మార్గనిర్దేశం..'ఉన్నత స్థానానికి చేరుకున్న మహిళలకు తమ స్థాయిని కా?డుకోవడానికి రెట్టింపు కష్టపడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో లక్ష్యసాధనకు సంబంధించి అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి వారికి సమయం దొరకదు' అంటున్న ప్రీతిక ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికి లక్ష్యసాధన విషయంలో అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి ఎన్నో సమావేశాల్లోపాల్గొంది. ఎంటర్‌ప్రెన్యూర్‌గానే కాదు మోటివేషనల్ స్పీకర్‌గా కూడా మంచి పేరు తెచ్చుకుంది. 'థింక్. లెర్న్. డిసైడ్ విత్ యువర్ ఓన్ హెడ్ అండ్ హార్ట్' అనేది ఎన్నో సమావేశాలలో ప్రీతిక నుంచి వినిపించే మాట.అమ్మ చెప్పిన మాట..చదువుకునే రోజుల్లో ఎందరో విజేతల కథలు నాకు స్ఫూర్తి ఇచ్చాయి. అదే సమయంలో 'ప్రతి రంగంలో పురుషులతో పోల్చితే మహిళా విజేతలు ఎందుకు తక్కువగా ఉన్నారు?' అని ఆలోచించేదాన్ని. ఈ ఆలోచనలతోనే నా వంతుగా ఏదైనా సాధించాలనే పట్టుదల పెరిగింది. చిన్నప్పుడు స్కూల్ మార్చమని ఇంట్లో గొడవ చేశాను. దీనికి కారణం క్లాసులో 80 మంది స్టూడెంట్స్ ఉండడం. 'ఇంత మంది మధ్య నేను టాపర్‌గా ఎలా ఉండగలను' అన్నాను.'ఇరవైమందిలో ఎలాగైతే టాపర్‌గా నిలిచావో 80 మందిలో కూడా టాపర్‌గా నిలవాలి' అని అమ్మ చెప్పింది. వందమందిలో రాణించగలిగినప్పుడు వెయ్యిమందిలో కూడా రాణించగలం అనే సత్యం బోధపడింది. మనలో సామర్థ్యం ఉన్నప్పుడు సంఖ్య ముఖ్యం కాదు. ఒకవైపు భవిష్యత్ లక్ష్యాలు. మరోవైపు ఇరుగు పొరుగు వారి సూటిపోటి మాటలు. 'ఈ డ్రెస్‌తో బయటికి వెళతావా?' 'అబ్బాయిలా పొడుగ్గా పెరుగుతున్నావేమిటి?'... ఇలాంటి నాన్‌సెన్స్ మైండ్‌సెట్ కామెంట్స్ చిరాకు కలిగించేవి కానీ నా భవిష్యత్ లక్ష్యాలను నీరుగార్చలేకపోయాయి. మన దేశంలోనే కాదు అమెరికాలోనూ వృత్తిజీవితంలో లింగవివక్షతను ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి వాటికి చిన్నబుచ్చుకోకుండా టాలెంట్‌తోనే సమాధానం చెప్పాను.

## రైజింగ్ స్టార్: 16 ఏళ్లకే రూ.100 కోట్ల ఏఐ స్టార్టప్





పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు టెక్ పరిశ్రమలోకి తన ఘనతను చాటుకుందో 16 ఏళ్ల బాలిక. డెల్వ్.ఏఐ స్టార్టప్‌తో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. రూ.100 కోట్ల విలువతో సక్సెస్ రూల్స్‌ను తిరగరాసింది ఈ యువ పారిశ్రామిక వేత్త. ఈ సంస్థ పరిశోధన కోసం డేటా వెలికితీతకు సంబందించిన సేవలను అందిస్తుంది. ఇప్పుడు తన సంస్థలో పది మందికి ఉపాధి కల్పిస్తోంది. ప్రాంజలి అవస్థి 2022లోని ప్రారంభించింది. ఈ స్టార్టప్ ఇప్పటికే రూ.100 కోట్ల (12 మిలియన్ల డాలర్లు) విలువను కలిగి ఉంది. డెల్వ్.ఏఐ లింక్డ్ఇన్ ప్రొఫైల్ ఇప్పటికే 10 మంది ప్రత్యేక నిపుణుల బృందాన్ని కలిగి ఉండటం విశేషం. పాఠశాలల్లో కంప్యూటర్ సైన్స్ విద్యను ప్రోత్సహించడం ద్వారా ఆమె తండ్రి అవస్థి ఉన్నతికి పునాది వేశారు. ఈ ప్రోత్సాహంతోనే ఆమెను కేవలం ఏడు సంవత్సరాల వయస్సులో కోడింగ్ ప్రారంభించింది. ఆమెకు 11 ఏళు ్లన్నపుడు కుటుంబం భారతదేశం నుంచి ఫ్లోరిడాకు మారింది. 13 ఏళ్ల వయసులో ఫ్లోరిడా ఇంటర్నేషనల్ యూనివర్శిటీకి చెందిన రీసెర్చ్ ల్యాబ్స్‌లో ఆమె ఇంటర్న్‌షిప్ ద్వారా వ్యాపార ప్రపంచంలోకి ఆమె ప్రవేశించింది. ఇంటర్న్‌షిప్ సమయంలో, కోవిడ్ మహమ్మారి కారణంగా వర్చువల్ హైస్కూల్‌లో చదువుతున్నప్పుడు ప్రాంజలి మెషిన్ లెర్నింగ్ ప్రాజెక్ట్‌లలోకి ప్రవేశించింది. ఓపెన్ బీటా విడుద లైన క్రమంలోనే ఈ వెంచర్ కూడా మొదలైంది. హైస్కూల్ విద్యార్థిని లూసీ గువో, బ్యాకెండ్ క్యాపిటల్‌కు చెందిన దేవ్ ఫాంటెనోట్ నాయకత్వంలో మియామిలో %ూ×% స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లోకి అడుగుపెట్టింది. తరువాత ఆన్ డెక్, విలేజ్ గ్లోబల్ నుంచి పెట్టుబడులను పొందడంలో యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ అవస్థికి సహాయపడింది. ఆ తర్వాత ఆమె వ్యాపార ప్రయాణం ప్రారంభమైంది. ప్రాంజలి అవస్తి తన కంపెనీని జనవరి 2022లో స్థాపించింది. దాదాపు రూ3.7 కోట్లతో ప్రారంభ నిధులను సేకరించింది. కేవలం ఒక ఏడాదిలోనే రూ100 కోట్లకు చేరింది.

## బరువు తగ్గాలని రైస్‌కి దూరంగా ఉంటున్నారా? ఫిట్‌నెస్ కోచ్ ఏమంటున్నారంటే..


బరువు తగ్గేందుకు రకరకాల డైట్‌లు ఫాలో అవుతాం. ముఖ్యంగా రైస్‌ని దూరంగా ఉంచుతారు. ఎక్కువగా పండ్లు, చిరుధాన్యాల మీద ఆధారపడుతుంటారు. ఒక్కోసారి నచ్చిన కూర ఉన్న కూడా బరువు విషయం గుర్తించి భారంగా దూరం పెట్టేస్తాం రైస్‌ని. ఇంతకి రైస్ వల్లే బరువు పెరిగిపోతామా? దీనిపై ఫిట్‌నెస్ కోచ్‌లు ఏమంటున్నారంటే.. చాలామంది బరువు విషయంలో చాలా అపోహలు ఉన్నాయి. అ?న్నంతో బరువు ముడిపడి ఉందని నమ్ముతుంటారు. అందువల్ల అన్నం తినడం తగ్గించేస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గే యత్నంలో అన్నంకి దూరంగా ఉంటారు. అయితే ఇది ఎంతమాత్ర నిజం కాదని తేల్చి చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. బరువు తగ్గడంలో రైస్‌ని హాయిగా తింటూనే ఎలా నియంత్రించవచ్చో వివరించారు. ఎలాంటి చింత లేకుండా హాయిగా రైస్‌ని ఆస్వాదిస్తూ తినొచ్చని చెబుతున్నారు. అందుకోసం చేయాల్సింది ఏంటో వెల్లడించారు. భోజనం తినడానికి కనీసం 10 నుంచి 12 నిమిషాల ముందు ఒక గ్లాస్ నీటిని హాయిగా తీసుకోండి. తర్వాత మంచి సలాడ్ కొద్దిగా తీసుకోండి. ఆ తర్వాత నచ్చిన భోజనం హాయిగా తినండి. ప్రతి ముద్దను ఆస్వాదిస్తూ తినండి. అలాగే పెరుగు అన్నం కూడా స్కిప్ చెయ్యొద్దు మంచిగా లాగించేయండని చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. అంతేగాదు అన్నం తినడం వల్ల మధుమేహం రాదని, కేవలం అతిగా తినటం వల్ల వస్తుందని చెప్పారు. అలాగే యాక్టివ్‌గా ఉండేందుకు యత్నించండి, సమతుల్య ఆహారం బాగా తినండి, కాస్త కామన్ సెన్స్‌తో వ్యవహరిస్తూ నెట్టింట్‌లో చెప్పే ప్రతి చిట్కాను ఫాలో అవ్వకండి అని చెబుతున్నారు. అన్న తినడం వల్ల బరువు పెరుగుతాం అనే భావనను వదిలించుకోండి. శరీరం హెల్తీగా ఉండాలంటే మనస్ఫూర్తిగా అన్నం తినాలనే విషయాన్ని గ్రహించండి.

# ఆ ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే బరువు తగ్గుతారు! పోషకాహార నిపుణులు



బరువు తగ్గే ప్రయాణంలో చాలా మంది పలు రకాల వర్కౌట్‌లు, డైట్‌పై దృష్టిపెడతారు. కానీ ఎలాంటి ఆహారం తీసుకుంటే బరువు తగ్గుతున్నాం అనేదాన్ని గమనించరని పోషకాహార నిపుణురాలు ఖ్యాతి రూపాని అంటున్నారు. మన తీసుకునే ఆహారంలో ఆరోగ్యకరంగా ఉండే ఆహారాలు మన బరువు తగ్గేందుకు ఆటంకం కలిగిస్తాయని చెబుతున్నారు. అలాంటి వాటిని ఎంత మేర వరకు తీసుకుంటే బెటర్ అనేది అంచనా వేసి తీసుకోవాలని తెలిపారు. అలాగే ఎక్కువ కేలరీల ఆహారం తీసుకున్న రోజు కచ్చితంగా బాగా హెల్తీగా ఉండే ఆహారాలను తీసుకోకుండా ఉండటం వంటి జాగ్రత్తలు పాటిస్తే బరువు ఈజీగా తగ్గుతారని చెబుతున్నారు. ఈ సందర్భంగా తన వెయిట్ లాస్ జర్నీలో తాను ఎలాంటి ఆరోగ్యకరమైన ఆహారాలను దూరం పెట్టడం వల్ల ఎంత తొందరగా బరువు తగ్గగలిగానే అనే విషయాలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసుకున్నారు. ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవడం, బరువు తగ్గడానికి తినడం అనేవి రెండు వేర్వేరు పరిస్థితులని నొక్కి చెప్పారు. వాటితో సరిగా వ్యవహరించాలని, అన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు తక్కువ కేలరీలు లేదా కొవ్వు రహిత పదార్థాలుగా భావించడం బరువు తగ్గే ప్రయత్నాలకు ప్రధాన ఆటంకాలని అన్నారు. అంతేగాదు క్యాలరీలు మనల్ని ఎలా తికమకకు గురిచేస్తాయో కూడా వివరించారు. మన ఆహారంలో కొవ్వులు కీలకమైనవే కానీ ఇవి కార్బోహైడ్రేట్లు లేదా ప్రోటీన్‌తో పోలిస్తే గ్రాముకు రెట్టింపు క్యాలరీలను ప్యాక్ చేస్తాయి. ఉదాహరణకు ఒక గ్రాము కొవ్వు 9 కేలరీలను ఇస్తుంది. అయితే ఒక గ్రాము కార్బోహైడ్రేట్లు లేదా ?ప్రోటీన్ 4 కేలరీలను మాత్రమే ఇస్తుంది. ఇలాంటప్పుడు విజయవంతంగా బరువు తగ్గాలనుకుంటే సముతుల్యత పాటిస్తూ..తక్కువ కేలరీలు, ఫైబర్లు?, ప్రోటీన్లు అధికంగా ఉండేలా, కొవ్వు లేకుండా చేసుకోవాలని చెబుతున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే ఒక టేబుల్ స్పూన్ వెన్నలో 50 కేలరీల కంటెంట? మొత్తం మీకు ఒక యాపిల్‌తో విభేదిస్తుంది. ఎందుకుంటే..? ఇందులో ఏకంగా 90 కేలరీలు ఉంటాయి, పైగా కొవ్వు ఉండదు, ఫైబర్ పుష్కలంగా ఉండి ఎక్కువ సేపే ఆకలి లేకుండా చేస్తుంది. అందువల్ల వెయిట్ లాస్ జర్నీలో బరువుని ఆటంకపరిచే ఐదు ఆరోగ్యకరమైన ఆహారాల గురించి సవివరంగా వెల్లడించారు పోషకాహార నిపుణులు ఖ్యాతి రూపానీ. అవేంటంటే.. అవోకాడో: ఆరోగ్యకరమైన కొవ్వులు కోసం తరుచుగా సూపర్‌ఫుడ్‌గా పేర్కొన్నప్పటికీ..కేలరీల పంచ్ ప్యాక్‌ని అందిస్తుంది. ఇవి 100 గ్రాముల అవోకాడోకి సుమారు 200 కేలరీలు, 19 గ్రాముల కొవ్వులు ఉంటాయి. అందువల్ల దీన్ని డైట్‌లో చేర్చుకునేటప్పుడూ మితంగా ఉండేలా చూసుకోవటం ముఖ్యం. స్మూతీస్: ఈ స్మూతీస్‌లో మంచి తృణధాన్యాలు, వెన్న, పాలతో లోడ్ చేసే కేలరీల లోడ్. దీన్ని ఆస్వాదించేటప్పుడూ కూడా జాగురుకతతో వ్యవహరించాలి. సమతుల్యంగా తీసుకోవాలి. నట్ బట్టర్: ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉన్నప్పటికీ నట్ బట్టర్ శరీరానికి అదనపు కేలరీలను అందించేస్తుంది. చెప్పాలంటే వంద గ్రాములకు సుమారు 600 కేలరీలను పొందుతాం కాబట్టి తీసుకునేటప్పుడూ ఆ రోజు వర్కౌట్‌ల రీత్యా ఎంతమేర బెటర్ అనేది అంచనా వేసి మితంగా తీసుకుంటే మంచిది. వేయించిన స్నాక్స్: వేయించిన అ?ల్పాహారం అంటే అరటిపండు చిప్స్ వంటి రకరకాల ఐటెమ్స్ విషయంలో కేలరీల కంటెంట్‌పై దృష్టిపెట్టాలని చెబుతున్నారు. ఇవి బాగా రుచిగా ఉండటంతో ఒకేసారి ఎక్కువ మోతాదులో శరీరం కేలరీను ఈజీగా పొందుతుంది. షుగర్ ఫ్రీ స్వీట్స్: షుగర్-ఫ్రీ స్వీట్స్ కదా పెద్ద క్యాలరీలు ఉండవని చాలామంద పొరపడతారు. ఇవి కొవ్వు రహితం మాత్రం కాదు. వంద గ్రాముల షుగర్ ఫ్రీ స్వీట్స్‌లో దాదాపు 317 కేలరీలు ఉంటాయని చెబుతున్నారు పోషాకాహార నిపుణురాలు ఖ్యాతి రూపానీ. అందువల్ల ఇలాంటి హెల్తీ ఆహారాలను తీసుకునే విషయంలో కాస్త జాగురకతతో వ్యవహరిస్తూ మితంగా తీసుకుంటే తక్కువ సమయంలోనే ఈజీగా బరువు తగ్గుతారని అంటున్నారు.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా



ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హెూం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని హెూం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరోకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.

# అల్లు అర్జున్ ఇంటిపై ఆకతాయిల దాడి



అల్లు అర్జున్ నివాసం దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం సాయంత్రం సమయంలో అల్లు అర్జున్ ఇంటి ఆవరణకు వెళ్లి ఓయూ జేఏసీ నిరసనలు తెలిపింది. అంతటితో ఆగకుండా జేఏసీ నేతలు ఇంటిపైకి రాళ్లు, టమాటాలు విసిరారు. ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. కాంపౌండ్ వాల్ ఎక్కి ఆందోళనలు చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట విషయంపై అసెంబ్లీలో సీఎం రేవంత్ మాట్లాడిన తర్వాత అల్లు అర్జున్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. దీనిపై సోషల్‌మీడియాలో కూడా పెద్దగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్‌కు అల్లు అర్జున్ కీలక సూచనలు చేశారు. తన ఫ్యాన్స్ తమ అభిప్రాయాలను బాధ్యతాయుతంగా వ్యక్తపరచాలని, ఎవరినీ వ్యక్తిగతంగా సూచించారు.

# అల్లు అర్జున్ ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడాలి.. లేకుంటే తోలు తీస్తాం.. ఏసీపీ విష్ణుమూర్తి వార్నింగ్..!

సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా మరోసారి చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ఘటనపై స్పందించారు. హీరో అల్లు అర్జున్ వ్యవహార శైలిపై స్పందించారు. ఆ తర్వాత అల్లు అర్జున్ సైతం మీడియా సమావేశం నిర్వహించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాజాగా ఈ వ్యవహారంలో ఏసీపీ విష్ణుమూర్తి తీవ్రంగా స్పందించారు. ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ఓ రిమాండ్ ఖైదీ అని.. కేసు విచారణ కోర్టులో ఉండగా ముద్దాయి ప్రెస్‌మీట్ పెట్టొచ్చా? అని ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద గ్యాదరింగ్ వద్ద పోలీసులు చెప్పినా అల్లు అర్జున్ వినలేదని ఆరోపించారు.




అల్లు అర్జున్ బాధ్యత పౌరుడిగా ప్రవర్తించలేదని మండిపడ్డారు. సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ బౌన్సర్ల తోపులాటతోనే మహిళా చనిపోయిందన్నారు. బౌన్సర్లతో దౌర్జన్యం కరెక్ట్ కాదని, పబ్లిక్ ప్లేసులలో సెలెబ్రెటీలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పోలీసులు తమ విధులను సరిగానే వ్యవహరించారని.. పోలీసులంటే కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. అధికారులను ఇష్టం వచ్చినట్లు తిడితే రీల్స్ కట్ చేస్తామంటూ ఘాటుగా స్పందించారు. అల్లు అర్జున్ డబ్బు మదంతో పోలీసుల మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని, విచారణను ప్రభావితం చేసే విధంగా మాట్లాడుతున్నారని ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి ఫైర్ అయ్యారు. అల్లు అర్జున్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి.. లేదంటే తోలు తీస్తామన్నారు. సినిమా వాళ్ల బట్టలు ఊడదీస్తామని.. మీరు ఉన్నదే లీజు జాగాలో.. జూబ్లీహిల్స్ ఏరియాలో మీకు అంత పెట్టి డబ్బులు ఎక్కడివని ప్రశ్నించారు.అప్పట్లో ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ఇండస్ట్రీ అభివృద్ధి కావాలని మీకు భూములు ఇచ్చారని.. వాపు చూసి బలం అనుకోవదన్నారు. సినిమా వాళ్ల దాదాగిరి ఏంటీ? అని నిలదీశారు. ఇష్టమొచ్చినట్లు టికెట్ రేట్లు పెంచారని.. ఇన్ని కోట్లు పెట్టి సినిమాలు తీయమని మేము బ్రతిమిలాడామా? అన్నారు. అసలు అల్లు అర్జున్ కి తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా? అంటూ ప్రశ్నించారు. పోలీస్ అధికారులు నాకు చెప్పలేదు అంటున్నావు.. నీకు ఎందుకు చెప్పాలి నువ్వు ఏమన్నా కూడా తెలియదన్నారు.

# సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి : మంత్రి వెంకట్‌రెడ్డి

సినీ నటుడు అల్లు అర్జున్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తన ఇమేజ్ డ్యామేజ్ చేశారంటూ సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని విమర్శించారు. తెలంగాణలో ఇక సినిమాల బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు.మహిళా కుటుంబానికి అల్లు అర్జున్ పరిహారం కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. సినిమాకు రూ.2వేలకోట్లు వసూలు చేశారని.. రూ.10కోట్లు ఇస్తే పోయేదేముందని ప్రశ్నించారు. ఐకాన్‌స్టార్‌ని అరెస్ట్ చేస్తారా? అని అంటున్నారని.. మనిషి చనిపోయాక ఐకాన్ స్టార్ అయితే ఏంటీ? సూపర్‌స్టార్ అయితే ఏంటీ? చట్టానికి ఎవరూ చుట్టాలు కాదన్నారు. హీరో అయినా.. ఎమ్మెల్యే అయినా చట్టానికి అందరూ సమానమేనన్నారు. బాధిత



కుటుంబానికి రూ.20కోట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి సినిమా తీస్తే మాకేం సంబంధం అని ప్రశ్నించారు. దేశభక్తులు, తెలంగాణపై సినిమాలు తీస్తేనే బెనిఫిట్స్ కల్పిస్తామన్నారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. ఎవరు చెప్పినా వినేది లేదన్నారు. అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పందించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. తన ఇమేజ్‌ని డ్యామ్ చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు.ఈ ఘటనలో తాను ఎవరినీ నిందించదలచుకోలేదన్నారు. అయితే ఎక్కడా సీఎం రేవంత్‌రెడ్డి పేరు ప్రస్తావించకపోయినా.. కాంగ్రెస్ నేతలు మాత్రం అల్లు అర్జున్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం చేస్తున్నారు. థియేటర్‌లో ఓ తల్లి చనిపోయినా మానవత్వం లేకుండా రూఫ్‌టాప్ ఓపెన్ చేసి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయిన ఆ హీరో ఏం మనిషి..? ఆ వ్యక్తి హీరోనే కాదంటూ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, పోలీసుల అనుమతి లేకుండానే థియేటర్‌కు వెళ్లానని.. రోడ్‌షో చేశానంటూ చేసిన ఆరోపణలను అల్లు అర్జున్ ఖండించారు. పోలీసుల అనుమతి తీసుకున్నామని థియేటర్ యాజమాన్యం చెబితేనే అక్కడికి వెళ్లానన్నారు. తొక్కిసలాట ఘటనలో తన వ్యక్తిత్వాన్ని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట.. బౌన్సర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీపీ సీవీ ఆనంద్

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఘటన సమయంలో అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు ఎస్‌హెచ్‌వో కూడా తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు.అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తిరస్కరించామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్ వాళ్లు అల్లు అర్జున్‌కు విషయం చెప్పారో.. లేదో తమకు తెలియదని అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై మాట్లాడిన అనంతరం బౌన్సర్ల సప్లై ఏజెన్సీలకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్ట్రాంగ్ వార్నింగ్



ఇచ్చారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే.. ఊరుకునేది లేదని అన్నారు. బౌన్సర్ల ప్రవర్తనకు సప్లై ఏజెన్సీలదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల ఇబ్బంది గురించి ఆలోచించే బాధ్యత వీఐపీలదే అని పేర్కొన్నారు.అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్ వద్దకు వెళ్లి తొక్కిసలాట విషయం చెప్పామని ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు. ఒక బాలుడు పరిస్థితి విషమంగా ఉందని.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించామని పేర్కొన్నారు. మేనేజర్ మమ్మల్ని అల్లు చెప్పారు.

# అయిష్టంగానే.. అబ్బాయిగా! ఎంతోమంది ఆర్టిస్టులు బాలనటులుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు



ఎంతోమంది ఆర్టిస్టులు బాలనటులుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. సహజమైన నటనతో మెప్పించి.. సక్సెస్ కొట్టారు. అలా.. బాలనటుడిగా ఒక తరానికి గుర్తుండిపోయిన నటి.. అహ్సాస్ చన్నా! పరిశ్రమలోకి అబ్బాయిగా అడుగుపెట్టి.. ఇప్పుడు హీరోయిన్‌గా రాణిస్తున్నది. అయితే, బాల్యంలో తాను బలవంతంగానే బాలుడి పాత్రలు వేసినట్లు తాజాగా చెప్పుకొచ్చింది. ముంబయిలోని పంజాబీ సిక్కు కుటుంబంలో జన్మించిన అహ్సాస్ చన్నా.. ఐదేళ్ల వయసులోనే బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. 'వాస్తు శాస్త్రం' చిత్రంలో సుస్మితాసేన్ కొడుకు 'రోహన్'గా వెండితెరకు పరిచయమైంది. 2004లో విడుదలైన ఈ చిత్రానికి సెన్సేషనల్ డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించారు. 2006లో కరణ్ జోహార్ దర్శకత్వం వహించిన హిట్ చిత్రం.. 'కభీ అల్విదా నా కెహనా'లోనూ షారుఖ్ ఖాన్ ప్రీతి జింటా కొడుకు 'అర్జున్' పాత్రలో ఒదిగిపోయింది.ఈ సినిమా అహ్సాస్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆ తర్వాత 'మై ఫ్రెండ్ గణేశ్' చిత్రంలో వినాయకుడి స్నేహితుడు 'ఆశు'గా అలరించింది. ఇలా.. బాలనటిగా కంటే, బాల నటుడిగానే ప్రేక్షకులకు దగ్గరైంది అహ్సాస్ చన్నా. అయితే, తనకు ఏమాత్రం ఇష్టం లేకుండానే సినిమాల్లో అబ్బాయి పాత్రలు చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది వెల్లడించింది.

# ఫస్ట్ హాఫ్ అద్భుతం -ఇంటర్వెల్ బ్లాక్‌బస్టర్ -రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌కు ఫస్ట్ రివ్యూ ఇచ్చిన సుకుమార్

చరణ్ గేమ్ ఛేంజర్ మూవీ ఫస్ట్ రివ్యూ వచ్చేసింది. గేమ్ ఛేంజర్ చూసిన పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఈ మూవీ రివ్యూ చెప్పేశాడు. గేమ్ ఛేంజర్ ఫస్ట్ హాఫ్ అద్భుతమని, ఇంటర్వెల్ బ్లాక్‌బస్టర్ అని ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సుకుమార్ పేర్కొన్నాడు. సెకండాఫ్‌లో ఫ్లాష్ బ్యాక్ గూస్ బంప్స్, ఫినామినల్ అని సుకుమార్ అన్నాడు..జెంటిల్‌మెన్, భారతీయుడు...రంజీవితో కలిసి గేమ్ ఛేంజర్ మూవీ చూశానని, జెంటిల్‌మెన్, భారతీయుడు చిత్రాలను చూసి ఎంతగా ఎంజాయ్ చేశానో మళ్లీ అంతే ఎంజాయ్ గేమ్ ఛేంజర్ చూసినప్పుడు కలిగిందని సుకుమార్ అన్నాడు. . రంగస్థలం మూవీతో రామ్ చరణ్‌కు జాతీయ అవార్డు వస్తుందని అనుకున్నాను.కానీ రాలేదు. ఇక గేమ్ చేంజర్ క్లైమాక్స్‌లో రామ్ చరణ్ నటనకు జాతీయ అవార్డు పక్కాగా వస్తుందని సుకుమార్ తెలిపాడు. గేమ్ ఛేంజర్ మూవీకి గురించి డైరెక్టర్ సుకుమార్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతోన్నాయి. సుకుమార్ కామెంట్స్‌తో రామ్ చరణ్ అభిమానులు తెగ ఖుషి అవుతోన్నారు.ప్రీ రిలీజ్ ఈవెంట్.గేమ్ ఛేంజర్




మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ శనివారం అమెరికాలోని డల్లాస్‌లో జరిగింది. ఈ వేడుకకు సుకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సుకుమార్ మాట్లాడుతూ నిర్మాత "దిల్ రాజు గారు నాకు ఫస్ట్ ఛాన్స్ ఇచ్చాడు. నన్ను నిలబెట్టినందుకు దిల్ రాజు గా రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. డైరెక్టర్ శంకర్ చేతుల మీదుగా ఫస్ట్ ఫిల్మ్ ఫేర్ అవార్డు తీసుకున్నాను. చిరంజీవి ఎందుకు శంకర్ తో సినిమా చేయలేదు.. శంకర్ ఎందుకు తెలుగు సినిమా చేయడం లేదు? అని అనుకునేవాళ్లం.కానీ శంకర్ తో రామ్ చరణ్ సినిమా చేస్తున్నాడని తెలియగానే పడ్డాను.

# ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు : అల్లు అరవింద్



సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓయూ జేఏసీకి చెందిన పలువురు నాయకులు విధ్వంసం సృష్టించారు. ఇంటి ప్రహరీ గోడ దూకి.. ఇంటి లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రేవతి మృతికి కారణం అల్లు అర్జున్ అంటూ నినదించారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారు.ఇవాళ మా ఇంటి ముందు జరిగిన ఘటన అందరూ చూశారన్నారు. తాము సంయమనం పాటించాల్సిన సమయమని.. అందుకే అదే పాటిస్తున్నామన్నారు. ఇంటికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారని.. దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎవరైనా గొడవ చేయడానికి వస్తే పోలీసులు తీసుకెళ్లడానికి సిద్ధంగానే ఉన్నారని తెలిపారు. ఎవరూ ఇలాంటి దుశ్చర్యలను ప్రేరేపించకూడదని.. ఇలాంటి ఘటన ఎవరికీ జరుగకూడదన్నారు. తొందరపడి ఎలాంటి చర్యలకు దిగొద్దని.. దయచేసి అర్థం చేసుకోవాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.

# రేవతి కుటుంబాన్ని నేను పరామర్శించా.. సీఎం రేవంత్ రెడ్డికి జగపతి బాబు క్లారిటీ

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణిస్తే సినిమా వాళ్లు ఒక్కరైనా వెళ్లి పరామర్శించారా అని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు జగపతి బాబు స్పందించారు. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించానని బయటపెట్టారు. కానీ ఈ విషయాన్ని తానెక్కడ పబ్లిసిటీ చేసుకోలేదని వివరించారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. సినిమా షూటింగ్ ముగించుకుని ఊరి నుంచి రాగానే బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లానని జగపతిబాబు ఆ వీడియోలో తెలిపారు. చికిత్స పొందుతున్న బాలుడి తండ్రి, సోదరిని పలకరించాలని అనిపించి అక్కడికి వెళ్లానని చెప్పారు. అందరి ఆశీస్సులతో త్వరగానే బాలుడు కోలుకుంటాడని వారికి భరోసా ఇచ్చానని పేర్కొన్నారు. అందరికంటే ఎక్కువ ఎఫెక్ట్ అయ్యింది ఆ కుటుంబమే కాబట్టి తన వంతుగా సపోర్టు చేయాలని అనుకున్నానని తెలిపారు. కాకపోతే దాన్ని పబ్లిసిటీ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. అందుకే ఈ విషయం ఎవరికీ తెలియలేదని అన్నారు. దానిపై క్లారిటీ ఇచ్చేందుకే ఈ వీడియో పెడుతున్నానని చెప్పారు.సంధ్య



థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన విషయంలో సినీ ప్రముఖులపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. జైలు నుంచి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు సినిమా వాళ్లు ఇంటి ముందు క్యూ కట్టారని మండిపడ్డారు. అల్లు అర్జున్‌కు కాళ్లు పోయాయా? చేతులు పోయాయా? కిడ్నీలు పాడయ్యాయా? ఎందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001, TELANGA, RNI. NO. APTEL/2006/16834